# జనశ్రుతులు



సంకలనం

సోతుచిల్లి కామేశ్వరశర్మ

# జనశ్రుతులు

Sri Chandra
Artist

Presented by
S.K. Sarma
1/2/80



Gift by CHANDRA
To
Grandhalaya Samstha

సంకలనము

పాతవిల్లి కామేశ్వరశర్మ

ప్రథమముద్రణ:-22-11-1977
28-3-1979

స్వస్థలము:-శ్రీ ఎస్. కె. శర్మ
S/o లేట్ ఎస్. రామమూర్తి
ఎక్స్/ఎల్ ఐ సి ఏజంట్
సాతవిల్లి నివాస్
షరాఫ్‌ఖానావారివీధి
విజయనగరం-531202
ద. తూ. రైల్వే (ఎ. పి.)

ప్రతులు (2000)
తేది 22-11-77 ముట్టినవి 650
తేది 29-11-77 అచ్చు
అయిన ప్రచురణ ప్రతులు 1350
అట్టలు పోయినవి 50
ఉత్తఅట్టలు ఉన్నవన్నట్లు 1300
దొంగలపాలయినట్లును వార్త
తేది 29-11-77 నుంచి
29-11-78 వరకు వెదుకులాట
ఆశనిరాశై ఈనాటికి ఆమిగిలిన
అట్టలతోనే 1300 ప్రతులు తిరిగి
ప్రచురణచేసి పాఠకులకు అంది
స్తున్నాను:-

398.994827
కా. సా. జ C19018
38745

ప్రతులకు:-
శ్రీమతి ఎస్. శకుంతల
ఇంటినెం:-1-9-665/5
విద్యానగర్-హైదరాబాద్-500 044

[కాపీరైటు సంకలన కర్తదే]

[వెల/ రూ : 4/-]

మయూరీ సాంస్కృతికసమాఖ్య:- నల్లకుంట, హైదరాబాద్ ఆధ్వర్యమున తేది 22-11-1977 మంగళవారం ఉ 10 గం. కు హైదరాబాద్ రవీంద్రభారతిలో గౌ శ్రీ టి. అంజయ్య (కార్మికశాఖామాత్యులు)

శ్రీ కె. విశ్వనాథ్ (చలన చిత్రదర్శకులు)

శ్రీమతి సుమతికౌశల్ (నృత్యశిఖర)

శ్రీ ఠాకూర్. వి. హరిప్రసాద్ (సినీహెరాల్డ్) గార్ల - సమక్షమున ప్రేక్షక సముదాయమున

ప్రఖ్యాతచలనచిత్రనటులు శ్రీ చంద్రమోహన్ గారిచే "జనశ్రుతులు' పుస్తకము ఆవిష్కరించబ-


కృతజ్ఞతలు:-సామెతలలాగా కనిపించేకొన్నివాక్యాలు ఈపుస్తకంలో కనిపిస్తాయి అయితే నేను వినిన సామెతలతోపాటు, నాఅనుభవంలోకి వచ్చిన కొన్నిమాటలకు సామెతలఅనుకరణవేసి మీ ముందుంచుతున్నాను సామెతలఅనుకరణ వేసుకొన్న వాక్యాలు ,నావాక్యాలనువిడదీసి మలిప్రచురణలో చూపిస్తాను ఈపుస్తకాన్ని ముద్రించాలని ఉత్సాహంతప్ప ఇతరసాంకేతిక వ్యవహారాలవల్ల నాపరిచయం లేకపోవడంవల్ల, నావాక్యాలకు లేక ప్రజలవాక్యాలకు గుర్తులుపెట్టి పాఠకులకు అందజేయలేక పోయినాను. సహృదయులైన పాఠకులు ఈఅంశాన్నిగమనించి, సన్నుతించి ప్రోత్సాహిస్తారని ఆశిస్తున్నాను-

తొలిపలుకులు వ్రాసియిచ్చినడా దివాకర్ల వేంకటావధానిగారికి జనశ్రుతులుగురించి వ్రాసిన యువకవి శ్రీ అముల్రోజు సింహాచలం గారికి, నాకు అభిమానంతో ప్రోత్సాహంచూపిస్తూ వస్తున్న దక్షిణమధ్యరైల్వే సహోద్యోగులకూ, తదితర శ్రేయోభిలాషులకూ, ‹జనశ్రుతులు' ఆవిష్కరణచేసిన సినీనటులు శ్రీ చంద్రమోహన్‌గారికి సభ్యదనైన నాకృషికి ప్రోత్సాహమిచ్చిన మయూరీ సమాఖ్య వారికి కళాకారుడు శ్రీచంద్రగారికి-

విఘ్నేశ్వరాయనమః



రాఘవేంద్రాయనమః



# తొలి పలుకులు

డా॥ దివాకర్ల వేంకటావధాని
పూర్వాంధ్రశాఖాధ్యక్షుడు.
ఉస్మానియా విశ్వ విద్యాలయము
హైదరాబాదు.

శ్రీ సాతవిల్లి కామేశ్వరశర్మ గారు, కూర్చిన జనశ్రుతులు అందందు చదివి యానందించితిని. సామెతలు, లోకోక్తులు, నానుడులు, అను పేరులతో నిట్టిజనశ్రుతు లిదివరకే కొన్ని ప్రకటింపబడినవి. కాని శ్రీ శర్మ గారు బాల్యమునుండియు, తామనుభవించిన, వినిన, అట్టి జనశ్రుతులను తమ కార్యాలయమునందలి మిత్రుల కోరికచే కూర్చి ఈ చిన్న పుస్తకమును సమకూర్చిరి. ఇందకారాదిగా, నక్షరక్రమము పాటింపబడినది. ఈ క్రమము ప్రథమాక్షరము వరకే. అన్ని అక్షరములను క్రమముగా నుంచ వలసిన అవసరము వారికి గోచరింపలేదు. అందుకీగ్రంథము పరిమాణమున చిన్నదగుటయేకారణము.

లోకోక్తులు, జనశ్రుతులు ఎప్పుడు ఏర్పడినవో చెప్పజాలము. భాషపుట్టినప్పటినుండియు, వాడుకలో నిట్టివి వినవచ్చుచుండును. ఇవి ఒక్క తెలుగు భాషలోనేకాక, అన్నిభాషలయందు కానవచ్చుచుండును. ఇవి వినుటకు ఇంపుగానుండి, అల్పపరిమాణమున అనల్పమైన అర్థము నందిచ్చుచుండును. కొన్నింటిలోనొకవిధమైన యతియోప్రాసయో కానిపించుచుండును. భావములను వ్యక్తీకరించునప్పుడు, సందర్భమునుబట్టి, నడుమలోకోక్తులను జొప్పించినచో, ఆభావములు విశదములై వినువారికెంతో యానందమును కల్పించు చుండును.

మహాకవులు కూడ, తమరచనలలో నచ్చటనచ్చట నిట్టిలోకోక్తులను సందర్భానుసారముగా వాడుచు తమరచనలకు వన్నెకలిగించు చుందురు. పింగళి సూరన మున్నగు మహాకవులిట్టివానిని విరివిగా వాడియుండిరి. శతకములలో కూడ నిట్టి వెన్నో కానవచ్చును. ఇవిభాషయొక్క శక్తిమత్తను వక్త అభిప్రాయ వ్యక్తీకరణ సామర్థ్యమును ప్రకటించు చుండును. ఇట్టివి గ్రంథములలో కాక సామాన్యజనుల వ్యవహారము నందు అధికముగా దొరలుచుండును. దీనికి పాండిత్యముతో పనిలేదు. లోకానుభవ పరిశీలనములేకావలయును.

శ్రీ శర్మగారు తమకు తెలిసిన లోకోక్తులన్నియునిందు కూర్చియుండిరి, వీనినివారు పూర్వగ్రంథములను, కావ్యములను పరిశీలించిసేకరించి యుండలేదు తాము వినినవానిని మాత్రము, తమ అనుభవమునకు వచ్చిన వానిని మాత్రము, అవసరమనితోచినచోట్ల కొలదిగా మార్పుచేసి వ్రాసి యుండిరి, వీనిలో అక్షర వర్ణక్రమస్ఖాలిత్యము లందందుకలవు. అవిఅర్థావబోధమున కాటంకకరములు కావు శ్రీ శర్మగారు తమవృత్తి వేరైనను, భాషయందలి అభిమానముతో స్వీ జనశ్రుతుల నిట్లు కూర్పయత్నించుట మిక్కిలి ప్రశంస నీయము,

వారింకను తమకు తీరిక కలిగినప్పుడెల్ల నిట్టిభాషాసేవ చేయుదురనియు మిత్రులువారిని యథోచితముగా ప్రోత్సహింతురనియు నాశించుచున్నాను.

బర్కత్‌పురా
హైద్రాబాదు
21-4-77

దివాకర్ల వేంకటావధాని



శ్రీ అములోజు సింహాచలం
(శ్రీ సింహాచలరామాయణ గ్రంథకర్త)

ప్రకృతిసౌందర్యాన్ని తిలకిస్తాం.
ఆనందిస్తాం

కాని మదిలోకదిలే భావాలను మాటల్లో పెట్టలేం
అలాగే
కాగితంపై పెట్టలేం
అలాపెట్టాలంటే

ధైర్యంకావాలి

ఆ ధైర్యం
ఏ కొద్దిమందిలోనే వుంటుంది.

శ్రీ సాతవిల్లి కామేశ్వరశర్మగారు అలాంటికోవకు చెందినవారే. వారితో నాకు పెద్దపరిచయంలేదుగాని ముఖపరిచయముంది. ఆపరిచయంతో వారు వ్రాసిన "జనశ్రుతులు" నాకు చూపించారు, పెద్దవారితోపాటు శ్రీ శర్మగారు తమువ్రాయగలిగిన శ్రుతులను పాఠకలోకానికి పరిచయం చేయాలన్న తహతహ నాకళింపు చేసుకున్నాను. అయితే ముఖ్యంగా వారి కార్యదీక్ష కొనియాడదగినది. శ్రీ శర్మగారు "పెద్దగాచదువుకున్నవాడిని కానని, తమకుతామే పరిచయం చేసుకున్నారు. అంటే వారి నిరాడంబరతకది నిదర్శనమనిపిస్తుంది. నావలె రైల్వేలో ఉద్యోగనిర్వహణ సాగిస్తూ సాహిత్యకృషికి పాటుపడాలనే దృఢ సంకల్పం కలమనిషి శ్రీ శర్మగారు. ఉత్సాహవంతులకు తగినంత ప్రోత్సాహం

సులభ్యమయినప్పుదేకదా వారిలోగల భావనాపరంపరలకు ఒక రూపం వస్తుంది కళవస్తుంది, సంతోషంతో కూడినబలం చేకూరుతుంది. శ్రీశర్మగారిలోని భావనాజ్యోతికొడిగట్ట కూడదన్న సత్సంకల్పంతో ప్రోత్సాహమనేనూనెను జోడిద్దామని నా హృదయవీణారావం. దానితో ఆజ్యోతి వెలుగునిచ్చే పరంజ్యోతి రాణించగలదని విశ్వాసం.

ఇక:

శ్రీశర్మగారు వ్రాసిన శ్రుతులగురించి, నేను ప్రత్యేకంగా చెప్పడంలో విశేషముండదనుకుంటాను. ఎందుకంటే వారి "జనశ్రుతులు" అను పుస్తకం మీచేతిలోనేవుందిగదా!

12–7–77

అములోజు సింహాచలం



# జనశ్రుతులు

(జనులలో వినపడేవి)

## మనవి:

నేను సేకరించి మీకు అందిస్తున్న జనశ్రుతులన్నిమనవి. ఇందులో కొన్ని నేను విన్నవి. కొన్ని నాఅనుభవాలలోకి వచ్చినవి. నేనేమి పెద్దగా చదువుకున్నవాడిని కాకపోవచ్చు. నాఅనుభవం గొప్పదికాక పోవచ్చు అయినా రకరకాల అనుభవాలమనుష్యులతో మెలుగుతూ వుండటంచేత, నాకుకలిగినభావాలను ముక్తసరిగా సామెతలలాగ వ్రాసుకుంటూ వచ్చినాను. అవిసామెతలే ననినేననను. అయినా ప్రజల్లోబాగా ప్రచారంలో ఉన్నసామెతలతో కలిపిమీకు అందించేసాహసంచేసేను. ఏదోచాపల్యంకొద్ది ఈపనిచేసేను.

నేనుచేస్తున్నపని పెద్దలప్రోత్సాహానికి నోచుకుంటే మరింత సంతోషిస్తాను అలాంటిమంచిప్రయత్నముకోసం నేను ఈచిన్నపుస్తకానికిలభించే ప్రోత్సాహాన్ని ఉపయోగించుకుంటాను. తప్పులుచూపిస్తే సవినయంగా దిద్దుకుంటాను.నాఈచిన్న ప్రయత్నాన్నిసఫలం చేయడానికి మిత్రులెందరో సహకరించారు. వారందరికీ నాకృతజ్ఞతలు. నా ఈ సాహసాన్నిమన్నించి వాత్సల్యంతో ఈపుస్తకానికి తొలి పలుకులు వ్రాసి నన్ను ఆశీర్వదించిన బ్రహ్మశ్రీ ఆచార్యదివాకర్ల వేంకటావధాని గారికి నాహృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు.

ఈపుస్తకాన్నిఅందంగా తీర్చిదిద్ది, ముద్రించిఇచ్చిన మహేశ్వరీ అండ్ కో (కాచిగూడ) వారికి నాకృతజ్ఞతలు.

28–3–79

విద్యానగర్

సాతవిల్లి కామేశ్వరశర్మ

# జనశ్రుతులు

## అ

అంతామంచికనుకునేరు—అంతాబాగుపడేరు

అధికారం చలాయించింది—అభిమానం చేయించింది.

అప్పట్లో ఆడుదానిమాటవినక బాగుపడినది లేదు—ఇప్పట్లో విని చెడిపోయింది లేదు.

అక్షరమాల ప్రతిజీవనుడి సొత్తు—అదెలావాడుకున్నా ఎవరికి వీడనిసొత్తు.

అమ్మగారికి తాలింపులుతప్పవు—అయ్యగారికి గాలింపులు తప్పవు.

అయినవాళ్లు లోగుట్టుతీసేరు—కానివాళ్లు పైమెట్టుకులాదేరు.

అడిగినప్పుడులేదట—ఇక వున్నదెప్పుడట—అదేవున్నప్పుడడిగితే—ఇప్పుడు కాదట.

అదృష్టం చెప్పిరాదు—దురదృష్టం చెప్పిపోదు.

అయిందిమొగులు—కాందిబుగులు.

అంతులేనంతున్నా—కొంతలేదనేచింతనేనన్నా.

అంతకు తగినది—అంతే దొరికినది

అతివృద్ధి అనావృద్ధి—ఇదేంవృద్ధి

అహం (నేను) ఉన్న—ఎన్నటికీ పనికి రాదన్న

అత్తఒక్కింటి కోడలే—అనుకుంటే సర్లే

అల్పసంతోషి—మంచి మనిషి

అంతులేనిది—అనంతము

అడకత్తెరలో పోకచెక్కట

అబద్దాల పుట్టంత—అనర్థాలు దొర్లంత

అలవాటు లేదు—అవపోసన రాదు

అవ్వానట బువ్వానట—మరింకేమివద్దట

అమ్మితే అడివట—కొంటే కొరివట

అప్పుచేయకు—పప్పుకూడు చూడవు
అట్టు తిరగవేసినట్లు—మనిషితిరుగునట్లు
అందితేజుట్టు—అందకుంటేకాళ్లు
అందరూ పల్లకి ఎక్కుతారు, మోసేవారునక్కుతారు
అనుమాన మొంది—పెనుభూతమైంది
అర్భకుడటయా—అంటే సరియటయా
అడిగింది—చులకన యిందే
అయితే పెళ్లికోరింది—అవకుంటే శ్రార్ధం కోరింది
అయినవాళ్లకు ఆకట—కానివాళ్లకు కంచమట
అజాగ్రత పడకు—ఆరాటపడలు వెదకకు
అడుగు పెట్టింది—పిడుగు పడింది
అచ్చువేసిన—ఆంబోతు
అగ్రహారం పోతేమాత్రం—పూర్తిచట్టమంత తెలిసిందిగా ఆమాత్రం
అరగంటభోగి—ఆరునెలలరోగి
అవిశ్వాసానికి అల్లుడు సాటి—విశ్వాసానికికుక్క మేటి
అరుంధతి నక్షత్రం కనబడుటలేదుస్వామీ—ఆరువేలు అప్ప కనబడుతోంది అదేమి
అవకాశవాదులు ముంగిట—సదవకాశవాదులు అముందట
అడిగినంత ఇవ్వకు—ఇస్తే కడిగినట్టవుతుంది
అదీలేక—అలిగిపో యిందట.
అల్లుడికని చేసినవి— అతిధికికూడ పనికి వచ్చినవి
అమ్మ పెట్టేదట—అపేవిలేవట
అదేమి టంటే—గాడిద గుడ్డు. కంకరపీచట
అడుసుత్రొక్కనేందుకు—కాళ్లు కడుగుట యెందుకు
అయ్యో పాపం మంటే—ఆరునెల్ల పాప మైందంతే
అంతా పూర్తయింది—అయేసరికి షష్టి పూర్తయింది
అనుకుంది ఒకటి—అయింది మరొకటి
అవకాశం లేక—అర్ధాతబూజు పట్టింది

అన్నం పంటికి మెండు—సున్నం ఇంటికి నిండు
అద్ద గ్గలందే అరిమెగుల దూరంలోనే ఉంటుంది
అంగలు వేసి—చొంగలు కార్చుకు
అదుపుకు పొదుపెక్కువ—మదుపుకు కుదుపు తక్కువ
అందనిదానికా ఆశ— దానికామరింతాశ
అనుకుంది తప్పు—మొక్కింది ఒప్పు
అతికింది జిగురు—జారందిపొగరు
అపకారంకి తోడు—సదవకాశం జోడు
అడిగింది మంచిత్రోవ—అడగంది తప్పుత్రోవ
అందిస్తావా ఇవి—ముందిస్తావా ఇది
అడిగితే శరణం—అడగకుంటే భరణం
అద్దెకిస్తె అద్దెమీదప్రీతి—అద్దెకుంటె ఇంటిమీద అప్రీతి
అర్పణకు అన్ని దానములు ఉన్నవి—తర్పణకు తిలదానములుతప్పనివి
అప్పులుంచు—మచ్చుకొకటుంచు
అపుప ఇస్తె—ఏనుగు నైనాకొనేరు
అవ్యాజమైనప్రేమా కనబడదు—వాణిజ్యపరమైనధీమా వినపడదు
అన్నానికి అందరూసిద్ధం—అసలుదానికి ఎవరుసంసిద్ధం?
అందరికి పాటు—కొందరికి సర్దుబాటు—మరికొందరికి దిద్దుబాటు
అడిగితే అదుక్కుంటం—అరిస్తే దాచుకుంటం
అదిరింది ఒడిసింది—దడపంది కుదిరింది
అన్నీ వేసింది ఒక ఎత్తు—నన్ను వేసింది ఒకెత్తు
అవదానికిముందు అట్టహాసం అయింతరువాత వికట్టహాసం
అందరికి లక్షలుకావాలి—కొందరికి కక్షలుపోవాలి
అడిగింది ధర్మం—పదలంది కర్మం
అయ్యగారి గొప్పంతా—ఇంటిముందునేనట
అయినవి ఐందు—జరగనివివిముందు
అవబోయేవాటికి వంతులు—కాబోయేటంతటికి విభ్రాంతులు
అవబోయే దానికి—అరుపులెందుకు

అ్రంతా పోయినందుకు పోలేదుగాని—అక్షరం పట్టుకొని వాపోయాడు
అల్లుండ్లు అయినప్పుడున్న హక్కు—మామలయినప్పుడుంటుందా టెక్కు
అవసరానికి కొన్నది—ఆపదకు అడ్డుకున్నది.
అమ్మా పెట్టలే—అడుక్కు తినానివ్వలే.
అనేది అసదం—అనాలని అనలేదనడం
అంతట తోరణాలు కారణాలు—ముంగిట ఆభరణాలు ఆడంబరాలు
అన్ని దానాలకంటే—చేతనైనదానంగొప్పది
అందంతాత్కాలికపు, ఎన్నిక—పొతం, నియపత్రకపు, పన్నిక
అదగంది అరవడం—పిలవంది పిలవడం
అడిగిన మరునాడు వాయిదా—ఇకనిలబడిఫాయిదా
అమ్మింది గుమ్మడి—వచ్చింది దమ్మిడి
అభినయం ముందున—సవినయం వెనుకన
అది నమ్మింది—మది రమ్మంది
అతిభరింపు గుద్దు—మతిలేని గుర్తింపు వద్దు
అన్నా ఏమంటివి—అది నేవింటిని
అతక బెట్టేది తక్కువ—ఉదకబెట్టేది ఎక్కువ
అన్నది ఒకడు—తిన్నది మరొకడు
అనేక[illegible]గి రావు—అందినవిసరైనవి కావు
అంద ముందు—అర్ధం అద్దం
ఆదగని ముచ్చట—పని లేని అచ్చట
అక్షింతలు సాటి—గంధం సాటి
అచ్చింది మెచ్చాలి—మెచ్చింది నచ్చాలి
అదిగా పని కాదు—మరినీకేపని రాదు
అప్పు అదనుకు రాదు—పదను చదునుకు కాదు
అది తనపని కాదట—తావేసిన తొక్కమీదే పడెనట
అయితే తనంతటనేనట—ఏదోలోపమైతే నేనెంతనట
అరెష్టు అంటే ఏమిటినాన్నా—అవక తవకలక్రిచ్చే రెస్టుబిడ్డా
అప్పు తెచ్చుటకు తిరుగు పలుసార్లు—అప్పుఇచ్చితనూ పరుగు పలుమార్లు

అప్పుకోసం కొన్నాళ్ళోపదేసు—వసూళ్ళకు కొన్నాళ్ళేపవసల్లే పు
అన్నధర పైకట్టు—ఉన్నమాటపై నిలబెట్టు
అడగందిబిడియం—అడగందేదడియం
అసలు వసూళ్ళకుపోయేవు—నసుగుళ్ళ పిసళ్ళకుల సెయ్యేవు
అనేది అర్ధరహితం—అనేవిది సన్నిహితం
అందరికి తెలిసేవి తెలుసం—కొందరిని పిలిచేవి పిలువం
అన్నానికి అప్పుకు ఎంచకు—వాటికి అప్పంకులు పెంచకు
అని అనిపించుకోకు—అమ్మానీ పుణ్యమనకు
అందరికి అనుమతి—కొందరికిబహుః మతి
అన్నిట్లా నీరుకారు—పిందుటలో నీరు పేరు
అరువు ఊరుస్తుంది—పరువు పనిస్తుంది
అర్ధరాత్రి—అంకమ్మ శివాలట
అల్లుడువస్తే అప్పులు తప్పనిసరి—పిల్లని చూస్తే చెప్పులు తప్పవేంమరి
అధికారికి చెప్పేవి వినేటంతగా—చూపి చేసేవి కనబడనంతగా
అవకాశాలు ఎప్పటికీ తప్పనివి—అసహకారాలు ఏఒక్కరికీ తప్పనివి
అడిగితే లేదుగా—అడగకపోతే రేపిస్తానుగా
అయింది అనుకోవా—అవంది కనుక్కోవా
అయాచితం పాయసం—ప్రాయశ్చిత్త ఆయసం
అసలుకుయాతన—నకలుకు యోచన
అద్భుతాలకు ఒప్పుతారు—దుర్భుతాలకు దెప్పుతారు
అసహాయం అరిచింది—సహాయం పిలిచింది
అబద్ధమాడుతారు—ఆడపిల్లలు పుడుతారు
అడగనివాడుక—అడిగినవేడుక
అంతులేనిదేజరుపం వింతలేనిస్త్రీవిషం కాంచలేనిదేనమ్మం
అవసరానికి దగ్గరుండు—అనవసరానికి దూరముండు
అనాలోచన ఆజ్ఞలు—పలువిధాల విమర్శనలు ప్రశ్నలు
అభ్రరచిన్నదిగ ఉందే—అదా తాపీమేస్త్రీ కట్టిందే

అతడికేం మహారాజు—ఆమెకేం మహారాణి

అమ్మడానికి ఓర్పుండాలి—కొనడానికి నేర్పుండాలి

అంటుకున్నది మంట—చూసుకున్నది ఒకగంట

ఉడిగింది ఇచ్చేరు—అడగంది దెప్పేరు

అన్ననిఆశిస్తే మన్ననదక్కింది—వదినని ఆశ్రిస్తే ఆశ్రయం చిక్కింది

అన్నంఅంతా పట్టిచూస్తారా—మెతుకు పుట్టితీస్తారా

అబద్ధంచెప్పడానికి తయారు—నిజం పలకడానికి పరారు

అమ్మడం తేలిక - కొనడంకాదిక

అందరి ఏలికలు మచ్చుకే - కొందరి పోలికలు ఉప్పుకే

అన్నిదరిద్రాలు ఒకేసారి - రానివి పరోపారి

అపచారం తప్పిదం - ఉపచారం ఒప్పిదం

అత్తపోరు మావపోరులేనిదే - కాని గుడిసెలోని గుడ్డిదానిపోరు పోనిదే

అందిందిర - అయిందిమొర

అన్నంవున్నచోట ఆడదిపీదదు - గరికవున్నచోట గాడిదతినదు

అత్త అడుక్కుతింటుంటే - అల్లుడు మనుగడపెప్పుడంటుంటాడు

అమ్మాయి నీకాపురం ఎలాగుందమ్మ — మోచేతికి దెబ్బతగిలినట్లుందినాన్న

అసంబంధముంది ఖర్చేందుకంది—సంబంధముంది ఖర్చుతగినదంది

అడిగింది అప్పుకివ్వ - అడగందే తిరిగిఇవ్వవు

అల్పున్ని బలుడుకొడితే—బలున్ని బ్రహ్మదేవుడు కొట్టేడు

అంతలావున్నావుకదా—తేలుమంత్రంరాదా

అంగడి లోఅన్నీవున్నా—అల్లుడినోట్లో శనిపోలేదన్నా

అంబలి త్రాగేదిఒకడు—వాడికి మీసాలెత్తేది మరొకడు

అరిగక అరుపులు—జరుగక జడుపులు

అత్తపెత్తనముందు—కోడలిపెత్తనం ఇకముందు

అన్నంమీదదృష్టి - అక్షరంమీద దిష్టి

అప్పులో అప్పు—అత్తగారి ముడుపు

అమ్మకురారా అంటే—నలుగురికి పంచుకొని వచ్చాడంతే

అబ్బిగాడు బావిలోపడితే—ఆగుడ్డనాదే

అమానుష్యం జరిగింది—నిర్మానుష్యం జరిగింది
అభిమానంకి పదవివిబింకం—పదవికి అభిమానం ఆటంకం
అమ్మేవస్తువుందన్నా—ఎవరి క్రైతేనేపన్నా
అతిరహస్యంబాటుకు—చెవిలో సూటి పోటుకు
అలవాట్లనేవి స్వాధీనంలో నుండాలి—కాని వాటికి అధీనంలో నుండరాదు
అసలుకట్టబోయె—పిసలుకట్టిపోయె
అందిందితియ్యాన అందందిపుల్లన
ఆన్నీవున్నఆకు అణిగిమణిగి వుంటుంది—ఏమీలేనిఆకు ఎగురుతుంటుంది
అందనిపండ్లకు—అర్రులుచాచుటా
అయ్యవారు ఏంచేస్తుంటో—అబద్ధాలాడి దిద్దుకుంటుంటా
అత్తసొమ్ము—అల్లుడు దారపోసేడట
అన్ని అర్హతలు వున్నాయట—కాని అదేలేవట
అద్దాలవాడు బిడ్డలు—కానిగడ్డాలవాడాబిడ్డలు
లక్ష్యం ప్రతీదీ అయితే—ఇక దేనికి అతిగా ప్రయత్నం చేయనయితే
ఉత్తముందకన్నా—ఉత్తముందమిన్న

## ఆ

ఆటలో ఉంది అదుపు అదే—ఆకలి మరుపు
ఆదరా బాదరా పడేకన్నా—అరగంట ముందుండేనే మేలన్నా
ఆ అందేకోపం ఈ అందేకోపం—మరింకెలా సాకం
ఆరోగ్యం ఆనందం—ఆనందం అందరి మహానందం
ఆదర్శం ఆకాశమెక్కింది—అవసరం అగాధం తొక్కింది
ఆశకు అరచెయ్యి—నిద్రకు మోచెయ్యి
ఆలి అలిగి పుట్టింటికెలితే—అక్కడా అక్షింతలే
ఆశకు ఒక్కెదరు—నిరీక్షకుని రాకెదురు
ఆపదలకు అడ్డంకులు—అడ్డంకులకు అడ్డులు
ఆగలేకనా—ఇంకా ఆలశ్యముందా అన్నా

ఆడపిల్లకి మగాడికి–పెళ్ళిఒకటే మెట్టు
ఆడలేకనా–ఇప్పటికి చాలన్నా
ఆలి అరచి అంతం–పాలిపిలచి పంతం
అలుకుదుపు–చేనుమదుపు
ఆట జీవితం విరామం–నిజజీవితం అవిరామం
ఆస్తిపాస్తులు పెరగవు–వంటిమీద వెంట్రుకలు తరగవు
ఆకారానికైతే బలాఢ్యుడే–కాని పనికైతే బద్ధకస్తుడే
ఆర్జించ సవ్యంగా–అర్జించకు అపసవ్యంగా
ఆరునెలల స్నేహానికి–వారు వీరవటానికి
ఆముదం ఏపాటి–కొన్నిటికి సహపాటి
ఆమడలు దూరమున్నా–ఆత్మాభిమానములు దూరమవునా
ఆడదానిచేయి అంతాఅర్థం–మగవాడిచేయి కొంతర్థం
ఆసామీమీద పన్నుబరువు–కిరాయివాడికి వీపుదరువు
ఆహారం లేదు–ఆకారం రాదు
ఆస్కారం రాముద్దు–తిరస్కారం రావద్దు
ఆలస్యంచేయకు–అపహాస్యంకాకు
ఆపదకు మొక్కుతుంటారు–సంపదకు మతిమరుపు చెందుతుంటారు
ఆచారం అనేది–గ్రహచారం వినేది
ఆశతీరగి తరపించింది–తిన్నదోశ అరగి అణగింది
ఆకట్టుకున్నది మనసు–తాకట్టుకునేది వస్తువు
ఆడది ఐదుపైసలు ఖర్చుపెట్టితే అయిష్టం–మగాడు పది ఖర్చుపెడితేయిష్టం
ఆగమనానికి ఆయాసం ఎక్కువ–నిర్గమనానికి ప్రయాసంతక్కువ
ఆశించి పొగిడేది వేడుకకాదు–ఉన్నది విలుపుకునేదే వేడుక
ఆకలేస్తే–రోకలిమ్రింగు
ఆకారం అందం–స్వీకారం మందం
ఆశముందరికి–అనుమానం వెనుకకి
ఆశకుందురు–కూశిగాళ్లా ఏడ్పుతుందురు
ఆలస్యం అణిగింది–తొందర తరిమింది

ఆనాడు విదనాడు–ఈనాడు అసలుపాడు
ఆస్తులున్నప్పుడు మనుషులు రావచ్చు–అప్పులున్నప్పుడు రావద్దు
ఆలుమగలసవ్యం–అద్దంమీద ఆవగింజంత సవ్యం
ఆనుపానులేనివాడు–ఎందుకు కొరగానివాడు
ఆదరవు లేక ఒప్పదు–ఉద్దరురాక నప్పదు
ఆదంగులు ఉన్నంత–పోరంకులు పనికిరానంత
ఆర్దరు ఎదురుకొందు–అందుమని యార్దరు ముందందుకొందు
ఆవిరి అందరిది–కావిరి కొందరిది
ఆశలు ఆరినవి–కోర్కెలు ఆరనివి
ఆర్భాటం ఎక్కువ–అసలుపని తక్కువ
ఆకలికి ధరలక్కి–ముద్దులేమ ముందరికి
ఆశలావు–పీకసన్న
ఆలోచిస్తే–అన్నీ ఆడక్క పనులే
ఆపదలన్నవి–చెప్పిరావివి
ఆరంభానికి ముందు అరుపులు–ప్రారంభానికి వెనుక పరుగులు
ఆదది అబద్దమాడితే గోడకట్టినట్టు–మగావాడితే తడికపెట్టినట్లు
ఆడపెత్తనం–మంగలవాయిద్యం
ఆవులింతకుఅన్నఉన్నాడు–తుమ్ముకుతమ్ముడులేడు.
ఆడవానితెలివికి ఆగుముందు–మగవానికి తెలివికి ఆపుమందు
ఆలస్యం–అమృతంవిషం
ఆకలిరుచి ఎరుగదు–నిద్రసుఖమెరుగదు
ఆడబోతే–తీర్థమెదురైంది
ఆవులిస్తే–ప్రేగులు లెక్కపెట్టేరు
ఆదరాక–పాతగజ్జెలట
ఆశవుందని–కాని అంతువుంటుందనీ
ఆలికికోకకొంటివి–ఊరికి ఉపకారమను కుంటివా
ఆపదలు ఎరగనివి–ముప్పులు తరగనివి
ఆస్తివుంటే అప్పులేదు–అప్పువుంటే ఆస్తిలేదు

ఆటలో—అరటిపండు
ఆపరేషన్ ఆడదానికికాదు—మగాడుచేసుకుంటేనే కొంత మేలు
ఆపదకు ఆదుకున్నవాడున్న—అతడే ఆత్మబంధువన్న
ఆశపడి అప్పు లిచ్చుకునేవు—ఆదితీరకమునుపే—లెంపలువేసుకునేవు
ఆడబ్రతుకు—అరటాకు బ్రతుకు
ఆడదాని నోట్లో—నువ్వుగింజ నానదు
ఆయనేవుంటె—తలగొరిగించుకోవడ మెందుకు
ఆడదానివయస్సు మగాడిజీతం—కొన్ని సందర్భాలలో అడగందేహితం
ఆవు పెయ్యా కాదు గేదెపెయ్యా కాదు—అర్థాన్నపు పెయ్యట
ఆయుష్య అంటూవున్న నడిసముద్రంలోవున్నా పోదు
ఆదారిఎక్కడి కంటే—ఎక్కడమొదలయిందో అక్కడికే
ఆహారంకు వ్యవహారంకు—మొగమాటంపనిక్కిరాదు
ఆలివంక ఆత్మబంధువులు—తల్లి దంద్రుల వంకదాయాదులు
ఆడది తిరిగి చెడుతుంది—మగాడుతిరగకచెడతాడు

## ఇ

ఇస్తేవాదుగురాదు—ఇవ్వకుంటే సణుగుతాడు
ఇస్తేగొడుగు పట్టె—ఇవ్వకుంటే మడుగునెట్టె
ఇచ్చు లంచం—వచ్చుకంచం
ఇచ్చింది తక్కువ—ఆశించింది ఎక్కువ
ఇంకా తోడే అంకెలు—అంకెలతోటేసంఖ్యలు
ఇచ్చేవానిపై అనుమానం రాదు—చచ్చేవానిపై అనుమానం పోదు
ఇల్లింత పండు పండేదెప్పుడు—నక్క కడుపు నిండే దెప్పుడు
ఇచ్చేవాడుంటే—చచ్చేవాడులేచేవాడే
ఇస్తేవద్దనకు—ఇవ్వకుంటే అడగకు
ఇచ్చులంచం—వచ్చుమంచం
ఇచ్చింది కట్నం—పెట్టింది పుట్నం
ఇదిలంచం—కాదిదిస్వంతం

ఇదిగో పులిరా–అదిగో తోకరా
ఇద్దఱు పెండ్లాలబాధ–ఇరుకునపడ్డగాథ
ఇంటి దానికి ఇగర్చకు–బయటదానికి అమర్చకు
ఇంట్లోలేనిది–వీధిలో ఉన్నదా? (ది)
ఇల్లుఇరుకు–ఆలుపరాకు
ఇల్లుకట్టించుకుకో–పెళ్ళిచేసి అయిందనిపించుకో
ఇన్నికంపులు–ఇవెన్నటికి తెగనికంపులు
ఇరుసులేని బండిలేదు–బిరుసుకానిబండిపోదు
ఇచ్చేది ఒకవంతు–తీసుకునేది మూడువంతులు
ఇసింటరా అంటే–ఇల్లంతా నాదేననే
ఇస్తానన్నదే మాట–అదే నక్షత్రకుడి ఆట
ఇంటిగోవుని చంపనేల–కాశీయాత్రచేయనేల
ఇతరులచేత చీవాట్లుతినవు–అంతవరకు బాగుపడవు
ఇస్తేమెచ్చు–ఇవ్వకుంటేఉచ్చు
ఇంట్లోవాళ్ళకి చీవాట్లు–పైవాళ్ళకు మెప్పులు తప్పట్లు
ఇస్తేసరిపడదు–ఇవ్వకుంటే ఎగిరిపడదు
ఇవ్వంది తప్పించు–ఇచ్చింది నప్పించు
ఇస్తే కష్టం-ఇవ్వకుంటే నష్టం
ఇల్లుఅలికితే–పండగవుతుందా!
ఇంటిచెట్టు–మందుకు పనికిరాదు
ఇల్లుయిరకటం–ఆలుమరకటం
ఇంత బ్రతుకు బ్రతికిరేదు–ఇంటి వెనకాలే చచ్చేదు
ఇల్లున్న వారికి ఒకచేయిల్లు–లేనివారికి ఊరంతా యిళ్లు
ఇంటికిదీపము–ఇల్లాలేనట
ఇప్పుడువేసినదానం–ముందటికివేచినస్థానం
ఇల్లు చూసేదట–ఇల్లాలిని చూడదట
ఇంట్లో ఈగలమోత–బయట పల్లకిమోత
ఇవ్వాలనిలేనిదే–అడిగినిప్రయోజనమే

ఇంటి గుట్టు–లంకకే చేటయింది
ఇంటి పేరు కస్తూరివారు–ఇల్లుచూస్తే గబ్బిలములజారు
ఇనుమి విరిగితే అతుకునది–మనస్సు విరిగితే అతకదది
ఇంతింతల మధ్య దూరములు–అంతంతల సరిసమానములు
ఇబ్బందులు వచ్చు–ముందునూయి వెనుకగోయిల వలెతెచ్చు
ఇవ్వవాలంచం–ఇకపైకిరావుగా సొంతం
ఇంటగెలచింది–రచ్చగెలువంది
ఇల్లుపీకి పందిరివేసాట్ట
ఇంటి దొంగవున్న–ఈశ్వరుడికేఎరుకన్న
ఇల్లుకాలిగోలపెడుతుంటే–చుట్టకునిప్పుఅడిగేట్ట
ఇచ్చింవా పుణ్యం–ఇవ్వందాపాపం
ఇదేలగ్నబంధం–అదేనగ్నసంబంధం
ఇమ్మంది బుగులు–ఇచ్చింది వదులు.
ఇస్తానంటే ఆనందం అడిగితే రేపనిత్రిప్పుతుంటే ఏమిటాచందం
ఇవ్వాలని వుంది–తిప్పి పెట్టింది–ఎంతకు నమ్మకకు తట్టింది
ఇచ్చేదిలేదు–వచ్చేదికాదు
ఇల్లు కట్టుకొని–పెళ్ళిచేసుకొని చూడు
ఇబుకున పడిన చోట–ఎంతకు పదవిదాటు
ఇల్లునిండేది–పండుగజరిపేది
ఇనామ్‌దారుని పిలవయ్యా–ఇక్కడెవరూ ఇమాన్‌దారులు లేరయ్యా
ఇల్లుకన్న–గుడిపదిలమన్న
ఇవ్వనిదానికి రమ్మనడందేనికి–వస్తే ఇప్పుడు లేదనడమేమిటి
ఇప్పటి మాటకుగురి–వెనుకటి మాటకుసరి

## ఈ

ఈర్ష్యలున్నంతకాలం–వాళ్లెదురైనంతకాలంఎవరెన్నటికి పైకిరాలేరంతకాలం
ఈగ తనపేరు మరచినట్లు–తెలిసి ఊరంతా తిరిగినట్లు
ఈతకాయంత యివ్వడం–తాటికాయంత తీసుకుపోవడం

ఈతరానివాడు-లోతుక్క దిగుతానన్నవాడు
ఈదలేక-చెరువు ఇంకిపోయిందట
ఈగ ఇచ్చేటప్పట్లోవుందని-అల్లే పెట్టించిందట
ఈత్వలేక-ఇరుకున బడ్డాదట
ఈడుజోడులుండు-సరిముద్దుగుండు
ఈడెపొదుపుకల్ల-మాటవిడుపుగుల్ల
ఈనాడుఇంత-రేపు మరెంత
ఈకాలంలో తెలియనివి-వెనుకకుచూస్తే తెలియునవి
ఈగొందికొంత-పైబడింది మరింత
ఈసిరాచి-పక్కలపాలయింది
ఈగపై కప్పగురి-కప్పపైపాముదరి
ఈడుచూసిఇయ్యి-పిడిచూసివెయ్యి
ఈవల ఇదివుండదు-ఆవల అదిఅందదు
ఈదురుగాలి-ఎందుకు సరిపదనిజాలి
ఈమాత్రం నీ దైవా-పసందరికిటుపకరిస్తే మేలన్నా
ఈత ఆకువేసి-తాటిఆకు గుంజాదట
ఈకాలం కోడప్ల-అగుపడని పిడుగులు

## ఉ

ఉన్నది పాడుచేయకు-లేదని ఏడ్వకు
ఉన్నమాట పొల్లు-లేనిమాట చెల్లు
ఉన్నవాళ్ల లేనివాళ్లకు చిరాకులు-ఎదుటివాళ్లకు బ్రహ్మపరాకులు
ఉన్నమాటనేపు-ఊరకనే చేటయేపు
ఉడుంపట్టు ఇదొకమిన్న-పొడుపువిడుపు అదొకమిన్న
ఉంటే కాలక్షేపం-లేకుంటే నిక్షేపం
ఉద్దేశ్యం మంచిది-సదుద్దేశ్యం ఇంకా మంచిది
ఉంటేపకుపు-లేకుంటే అడుగు
ఉన్నది ఊడ్చకు-లేదని ఏడ్వకు

ఉన్నది ఇవతల–లేనిది అవతల

ఉండి ఖర్చు–లేక చచ్చు

ఉన్నమాటనేవు–ఎవరునీమాట వినేరు

ఉన్నదొక్కటే మానవకులం–కానిదెప్పుడిదో విపులం

ఉన్నది కొంతవ్యవధి–కాదిదెంతటికి సరిపడని అవధి

ఉన్నదిఓటు విలువైనదిగచాటు కానిదిపాటు రానీయదుగ లోటు

ఉత్తప్పుడు పనిమంతుడవేనయ్యా–అవకాశమొచ్చేటప్పటికి నీఒక్కడవే
నటయ్యా

ఉన్నది ప్రతిదానికి అంతుపట్టనిక్యూ–కానిదెవరికి వంటబట్టనిష్లా

ఉప్పుకుంటలో–చేపలు పట్టేరకం

ఉంటేబాగుంటుంది–తింటే మరీబాగుంటుంది–తింటుంటే పరింకేముంటుంది

ఉత్త పొగడ్తలు అందినవి–చిందని అగడ్తలు ముందున్నవి

ఉప్పు నిప్పుపై పటపట–వంటిపై చిటచిట

ఉచితా అనుచితములు–సరైన సముచితములు

ఉన్నవాడూ ఉన్నవాడు కలిస్తే–ఊళ్లకుఊళ్లు కొన్నట్లే

ఉపకారమే–నిజమైన నిదర్శనమే

ఉన్నవారు లేనివారికిచ్చు–అందులోనే వారికి తగినసంతృప్తినిచ్చు

ఉన్ననాడు కనబడదు–లేనినాడు దేనివిలువ గుర్తించబడదు

ఉన్నది లేదనకు–లేదని ఆశించకు

ఉంగరాలు పెద్దప్పుడుప్రీతి–బొంగరాలు చిన్నప్పుడులతిప్రీతి

ఉత్సాహం ఊరంత–నిరుత్సాహం నీడంత

ఉసురు మెచ్చింది–అపోహతట్టింది

ఉక్కుపిండం–ఉండిగండం

ఉన్నది ఊపిరి–సాగనిది కొనఊపిరి

ఉంటేశ్రీమంతులిట్లాఉండాలి–లేకుంటే ధీమంతుడికి సన్నిహితంలోఉండాలి

ఉపాయమున్న–ఊళ్లు ఏలవచ్చన్న

ఉద్యోగప్రయత్నం–పురుషుని ప్రథమయత్నం

ఉన్నవూరట–కన్నతల్లిలాంటిది

ఉన్నమాటంటే–ఉలికిపడ్డాడంతే

ఉత్తగనిస్తే–మరి ఒకటి మావాడికిస్తే

ఉట్టికి ఎగరలేంది–స్వర్గానికి ఎగురు తుందట

ఉంటే కయ్యమైనా నెయ్యమైనా–సమఉజ్జీయేయుండాలన్నా

ఉంది అడివి–కానిది కదలనిది

ఉంది చూడు అందం–చూడనిదేమెచ్చదు డెందం

ఉల్లి చేసినంత–తల్లిచేయందతగా

ఉన్నది పరువు–కానిది తెరువు–లేనిది అరువు

ఉన్నఆస్కారం అంద–అదీ అమ్ముకున్నది తెలివితక్కువమంద

ఉత్తరంవ్రాస్తేనయం వ్యయం–మనిషవస్తే మరీ నయం భయం

ఉన్నది కళ–కానిది తళ

ఉంది లేనట్లుండు–లేనివి ఉన్నట్లుండు

ఉన్నది పలుకుబడి–కానిది జరుగుబడి

ఉన్నది ఏకాంబరం–కానున్నది కనకాంబరం

ఉబుసు పోనిచాడీలు–చేతకాని చిడీలు (పు)

ఉన్నది ప్రాణం–కానిదందరికి సమానం

ఉండేది బిస్తరి–ఊదేవి విస్తరి

ఉప్పువాడనిదే ఎవ్వరూ వుండరు–అతిగావాడితే ఇకముందటకే అందరు

ఉప్పుడిలో ఒకవాటా కొంటే ఒప్పిందిగాని–కొన్నదాంట్లోవివరాలు అడిగితే తప్పెంచెదిఆదేమోగాని

ఉన్నదేఒక రూపాయి–అదీఉతిక్రేసిపోయె

ఉన్నది క్వింటాలు–అయిందితంటాలు

ఉప్పరించిండని మిషకొంత–ఊరంతా తిరిగింది అంత

ఉన్నది సింగరేణి–తీస్తేఇదంతా సాంబ్రాణి

ఉత్తప్పుడు చేయుటకన్నా–సమయానికిచేయుట మేలన్నా

ఉన్నది లక్ష వచ్చిందికక్ష

ఉంది విలువ–కాందివిలువ

ఉలిక్కిపడింది పడి పడి జడిసింది

ఉన్నవాడికి పిసినారితనంపోదు—లేనివాడికి పొదుపుతనంచేతకాదు
ఉన్నది అయిపోయింది, తెచ్చింది అయిపోయింది, ముందుచేతిలోంది అయి పోయింది

# ఊ

ఊహ మెచ్చింది—అపోహ మెచ్చింది
ఊతపదంకన్న—చేయూత కడుమిన్న
ఊటనీరు నిండు—తేటనీరు వండు
ఊరూ పేరు లేని వాడు—అసలు పేరుకు నమ్మికకురాదు
ఊరుమీద ఊరుపడినా—కరణంమీద కాసుపడునా?
ఊహలు పూగును—అపోహలు లపును
ఊరక ఇచ్చింది ఉపాధికిరాకద—దోపిడిగా తెచ్చింది సమాధికిపోకద
ఊరక చూసి ఇవ్వు—అచ్చంకు తీసుకునేవు
ఊరుకి పొలిమేరలు హద్దు—ఇండ్లకు పొర పొచ్చలువద్దు
ఊరికుపకారట— ఒక్కదున్న చాలట
ఊరకరారు—మేధావులెప్పటికో కాని రారు
ఊకదంపు మాటలు—ఊసుపోని కోతలు
ఊరక అబద్ధమాడింది—మొదటేపట్టుబడింది
ఊరక జోస్యం—చివరకి అపహాస్యం
ఊరక హాస్యమాడింది—ఉరిపోసుకున్నంతయింది
ఊరికున్నంత—నగరికిలేదంత
ఊరక ఊహలు—ఉత్తగనే వచ్చు చిక్కులు
ఊరక కోపం—పనికి రాని వేషం
ఊరంతా ఒక దారి—తని కొక దారి
ఊహలు వళ్లోను—కర్మం కావడిలోను
ఊసరవిల్లి రకం—వీళ్లొకరకం
ఊరుకు దూరము—కాటికిదగ్గర
ఊరు ఉంది—ఉత్త మొండి
ఊళ్లో పెళ్లట—ముందు డోలుకు దెబ్బట

ఊళ్లో పెళ్లికి—కుక్కలహడావిడెక్కువ
ఊరుకుంటే—ఊరాపాడా

## ఋ

ఋణముచేయడం—చేయూతచేసుకొనడం—అదితీర్చడం అప్పుడేపైకి రావడం
ఋణాలుచేయగలవు—తీరకపోయేటప్పటికాని తెలుసుకోవు
ఋణానికిరుజువుచూడాలి—ఋజువుకు బేరీజువేయాలి
ఋణమొకకీడు—దరిద్రానికి తోడు
ఋణమున్నవాడికి రూపంతక్కువ—రూకలున్నవాడికి రూపములెక్కువ
ఋణమంటూవున్న—ఏరకంగానైనా తీరుతుందన్నా
ఋణాలకుమనిషి అవసరం—ఋషులకు ఋణం అనవపరం
ఋణాను బంధములు—తనివితీరని బంధములు
ఋణములున్నవి కొంతట—అందు మాతాపితృలఋణం తీర్చదగినది అంతట
ఋణశేషానికి అగ్నిశేషానికి ముందుచూపనేది ఉండాలి
ఋణములున్న అప్పటికి తప్పనివి—శత్రుశేషం వ్రణశేషంలున్న వెనుక
జాగ్రత్తలు ఎప్పటికీ మరవనివి
ఋణం ఎగవేయ చెల్లు—దినంవదిలేయకున్న వెఱ్ఱి
ఋణముచేసేటప్పుడున్నమాట—తీర్చేటప్పటికి నిలబెట్టగలవామాట

## ఎ

ఎవరెవరిరీపలలో పెళ్లిళ్ళు కుదరాలనుకుంటే—స్వర్గమనిపించుకుంటుంది
ఎక్కువచురుకు—సుస్థిరమైన గుర్తు
ఎదటలేనిది—ఎదలోలేంది—ఎదుటవుంటే ప్రయోజనమే అది
ఎన్నో నీళ్ళు ఒక్కదానికే ఖర్చుపెట్టితే—అంతకంతకి రెట్టింపుఖర్చే
ఎక్కువ ఆలోచించింది అప్పటడుగులకు—తక్కువతలచింది తప్పటడుగులకు
ఎత్తేస్తే ఏమవుతావంటె—ఏడుచెక్కలౌతాదంట
ఎప్పుడోపోయేప్రాణం—దాదిస్తె ఇప్పుడేపోతుంది
ఎన్ని నేర్పినా—తనునేర్పిందినేర్పునా? (దు)

# జనశ్రుతులు

ఎవరికైనా తెచ్చుకొనేటప్పటి సరదా—ఇచ్చేటప్పటికి ఉంటుందావరసా

ఎక్కువతెలివికేకరువు—తక్కువతెలివికేఆదరవు

ఎంతటి ప్రతిభవున్నా—లోకంగుర్తించనంతవరకు ఘనతకెక్కదన్న (వ)

ఎంతటి వారికైనారహస్యాలుండకతప్పవు—తప్పయినవి ఎప్పటికైనా పొక్క బడక తప్పవ

ఎవడివీపు—వాడికితెలీదు

ఎన్నితెలివితేటలున్నా—ఏఒకడైనాతక్కువ కలిగివుంటాడు

ఎలాగవచ్చినడబ్బు—అలాగేఖర్చవుతుంది

ఎత్తెత్తి అడుగులు వేస్తూ—ఎంగిలాకుమీదనే వేసె

ఎంత అమాయకుడైతేమాత్రం—వెధవాంటే ఊరుకుంటాడామాత్రం

ఎంపికకు. ఎంపుళ్ళుచాలవు—ఎంచుళ్ళకు తెంపుళ్ళుతేలవు

ఎదమత్రోవపోకద కష్టమనుకుంటే—కుడినుండిరాకద నష్టమంతే

ఎదురింటిపొయ్యిమండింది—తనపొయ్యి ఆర్పుకుంది

ఎద్దుకోపోటు—మనషికోగీటు

ఎల్లయ్యకు ఎడ్లులేవు—బాలయ్యకు బండ్లులేవు

ఎంగిలినాకి—వ్రతం చెదగొట్టుకుంది

ఎగిరెగిరిచూసిందిఆట—విసిగిలేకిందిలేట

ఎన్నేండ్లున్నా వేరుతప్పదు—నూరేండ్లున్నా చావుతప్పదు

ఎదురింటిచూపు—పక్కింటిమాపు

ఎక్కువచురుకుంది—ముందుకుఉరికింది

ఎంచలేనిదిఎండ—పంచకానిదిబండ

ఎన్నినిష్ఠలున్నా—అదృష్టమనేదొకటిచాలన్నా

ఎగజారేదిజనం—వెదజల్లేవిధం

ఎదకందనిచో చిందులు—వ్యథచెందినచో మందులు

ఎండవేడికి గాడ్పులెక్కువ—చలిచెమ్మలకు ఊడ్పులెక్కువ

ఎంతవరకు శ్వాసనో—అంతవరకు ఆశనే

ఎంత క్లుప్తంగా ఉంచె—అంత విశేషం దండగలవు

ఎన్నిరాష్ట్రాలైనా గుర్తించు—ఏభాషైనా వర్తించు

ఎవరి చెడుపు–వారికేవిడుపు

ఎడమచెయ్యి అగౌరవం–కుడిచెయ్యిసగౌరవం

ఎడమ చెయ్యిత్రోసు–కుడిచెయ్యికాపు

ఎంతచేదైనా ఉండనివ్వు–నిజంచెప్పక తప్పదు

ఎవరికడుపుకు–వారినింపుకు

ఎందుకు కులకాలి–ముందుకు కెలకాలి

ఎట్టికో తప్పు క్షమించదగిన కనబడనిది–పదే తప్పులు తక్కువ వ్యవధిలో కనబడునవి

ఎడమచెయ్యి ఏమరిక–కుడిచెయ్యి ఆరమరిక

ఎవడికి వైరివుంది–వాడికానందముంది

ఎవరిపాపము–వారికేశాపము

ఎంతతినాలో అంతేచేసుకోవాలి–ఉన్నదంతాచేసుకొని ఎదురెందుకు చూడాలి

ఎక్కువతెలివిఉన్నప్పుడు–తక్కువతెలివి కానప్పుడు

ఎదురుగుండాపనికివచ్చేది పుంచకు–మాయమైందని వగచకు

ఎవరి కంపు–వారికే సొంపు

ఎవడి ఏడుపు వాడికుంది–వాడికే తెలవంది

ఎవరు తీసినగోతి–వారికేగతి

ఎరువుతోటేపొలం–పల్లంలోనేజలం

ఎక్కడినీరూ –పల్లానికే దారి

ఎక్కడఏదిఇచ్చినాచాలు–మనకు ముందిస్తేనేమేలు

ఎంతున్నా చాలవు–కూటికి కాటికీ తప్పవు

ఎండ వున్నంతసేపు–ఎంతైనా మెరుస్తుంది

ఎముకలేని నాలుకకు–హద్దులేదు

ఎక్కేవాడిని–ఎంతవరకు తోయగలము

ఎన్నడో ముక్కుకోసుకుంది–ఇప్పుడు మెడకోసుకోనుంది

ఎన్నిదుకాణాలైన తెలిపేవు–ఒక్కటిమాత్రంతెలపక తప్పుకునేవు

ఎక్కడైనాబావాఅను–వంగతోటలోమాత్రంకాదను

ఎద్దు ఈనిందన్నా–కొట్టంలో కట్టేయమన్నా

ఎక్కడున్నావే గొంగళీ అంటే–వేసినచోటనే వుందట
ఎందరెందరో ప్రవక్తలు వస్తుంటారు–తెలియనివితెలుపుతుంటారు
ఎలుక ఎంత అరచినా–పిల్లి వెరచునా?
ఎలకమ్మకి దండం పిల్లెమ్మకు దండం–ఎందుకొచ్చిందీగండం
ఎలుకకు ప్రాణసంకటం–పిల్లికి చెలగాటం
ఎవరిఖర్మ–వారిదే
ఎంతైనా–మాటకారి–ఒకప్పటికిచేతవారి (వీడే దారి)
ఎంతచెట్టుంటే–అంతేగాలి విసురు
ఎవరిప్రాణం–ఎవరికి తీపి?
ఎద్దు కేమితెలుసు–అటుకులలోని రుచి
ఎద్దుపుండు–కాకికిరుచి
ఎందుకొచ్చింది ఎలుకలగోల–పొద్దున్నలేస్తే పెళ్ళాంగోల
ఎవడికి భయపడనివాడు–దబ్బుకు అదరిపడతాడు (ఎగిరి)
ఎక్కడి దక్కడే ఉంచిన–ఇక్కడి దెక్కడనిపించునా?
ఎవడుతీసుకువెళ్ళింది తెలియక–తలుపులుతీసిన వాడిపైనా కలియక్క
ఎదురుచూసింది నెలజీతం–తిరిగివేచిందినెలజీవితం

# ఏ

ఏరుకుంటుందావీలు–కోరుకుంటుందాచాలు–అడుగుతుందాలేదు
ఏదైనా కోరుకుంటే–అదిమాకు ఇచ్చేఆచారం లేదంటుంటాడు
ఏదైనా ఉన్ననేమి–అందరి సహపాటుకు ఉపయోగపడేదే మేలు
ఏనుగు ఎత్తుఎకింది–పీనుగులాపడింది
ఏదైన ఆఖరికుంటె–అంతా తెలుస్తుంది
ఏదైనారుచివుంటె–నాలికమీద ఉన్నంతసేపే
ఏండ్లు దాటుతుంటె మార్పులు మారుపుంటాయి
ఏడ్చి సాధించ బోయె–కాకున్న కంఠశోషే మిగిలిపోయె
ఏడ్చినా ఓర్చుకో–చివరివరకు సాధించేదిగా. దేసుకో

ఏ చీకూ చింతా లేనివాడు– వేషాలకు తక్కువవాడు
ఏది ఎలా తిన్నా–అంతా కడుపులోకే నన్నా (ఉన్నా)
ఏదో చేస్తుంటే ఇంతేనా అన్నావా–అసలుకే చేసేదే ఆపేస్తాడు
ఏదో అడిగింది చిన్నగ–నావల్లేమికాదంది బిగ్గరగ
ఏట్లో పేసిన–ఎంచివెయ్యన్న
ఏడ్చేదాని మొగుడువస్తే–నా మొగుడూ వచ్చినట్లే
ఏతులకుఏలేశ్వరంపోతే–పక్కతోలుకుక్క ఎత్తుకుపోయింది
ఏదైతేఉపయోగమో–అది అందరికి అవసరమే
ఏకాంతం అమర్చు–సొంతంనెమర్చు
ఏదీ రానివాడిని ఓడకు నెట్టేరు– అన్నీవచ్చినవాడ్ని కిందకు త్రొక్కేరు
ఏమీలేనమ్మకు–పానకమేపాయసం
ఏమీ ఎరగని ఎల్లిపాయె–దొంతిలో దూర్లిపోయె
ఏకలేని ఆరాటం–పీకలేని దుఃఖం
ఏర్పాట్లు సవ్యమైనవి–మితిమీరినపాట్లు అసహ్యమైనవి
ఏమీ లేనందుకే జీతం–మిగిలిందే లాభం
ఏమిలేంది పొతం–అన్నీవుండి ఖతం
ఏదివున్నా లేకున్నా ఒకడుకుచేలుడు–ఇంకొకడు కుబేరుడుగా కనిపిస్తుంటాడు
ఏదైనా ఎగదోయడంతేలిక–దిగదోయడంకష్టం
ఏమిటది కోమటి కొత్తబెల్లంచెమిటి
ఏలికలు నాలికక్రింద–పోలికలు నుదుటమీద
ఏర్పాట్లు సవ్యమైనవి–మనపాట్లు ముందున్నవి
ఏకాయైతేనేమి–కత్తికిలోకువే
ఏమీ లేనందుకే ఏతులుకొన్న–ఉన్నందుకు మరెన్నో
ఏనుగు ఊబిలో పడింది–కాకికీ అలుసయింది
ఏనుగుమీద ఈగవాలింది–ఎవరికి గొప్పయింది
ఏ ఆకు రాలితే–ఈతాకు రాలాలి
ఏ ఎండకు–ఆ గొడుగుపట్టు
ఏకాకి–లోకసంచారి

ఏడ్చే మగాడు నవ్వే ఆడది—నమ్మకకురారు
ఏరాయైతేనేమి—తలగొట్టుకోవడానికి
ఏండ్లు ఎదిగింది—బుద్ధి దిగిసింది
ఏ పాటులేకున్నా—సాపాటు తప్పదన్నా
ఏనుగు చచ్చినావెయ్యే—బ్రతికినావెయ్యే
ఏడ్చి నవ్వి నవ్వి ఏడ్చిందానిముఖం చూడకండి—వాటికి మించిన పాపం
ఏచెట్టులేని చోట—ఆముదపుచెట్టే మహావృక్షము చూడరండి
ఏ పుట్టలో ఏముందో—ఎవరికెరుక
ఏగూటి పిట్ట ఆగూటి పలుకులేనన్నా
ఏనుగునుచూసి కుక్కలు మొరిగినవి
ఏమగడూలేకుంటే—అక్కమగడేగతి
ఏనుగుకు వెలగయిస్తే—గుజ్జుతిని నీవెలగ నీకిచ్చేస్తుంది
ఏనుగుసైతము—గడ్డిపోచకూ బంధము
ఏఱుదాటేరు—తెప్పతగులబెట్టేరు
ఏపాటుచేయవు—సాపాటు చూడవు
ఏటికి ఏటునడువు—మాటకు మాటగడువు
ఏటికట ఎదురీతనట
ఏకాక్షి—లోకసంహారి
ఏమిచూసుకొని చేసుకుంటారు—ఉన్నదిచూసి చేసుకుంటారు
ఏదైనా ఇచ్చుకోవడం తేలిక—తెచ్చుకోవడం కష్టం
ఏకీభవించని రోజులేదు—ఏడ్వని రోజులేదు
ఏమీ యివ్వకపోయినా—పెద్దగ చెప్పకపోవునా ? (దు)
ఏంచేసినా కొట్టాదందేవుండవు—ఏంచెప్పినా వినకూడదందే ఆవవు

## ఐ

ఐదుగురికంటే—ప్రతిదీ ఐదువంతులు కాదు
ఐతేసరి—అవకుంటే అక్కడికి గిరి
ఐక్యమనిన్నింది అసలుపౌరపాటు—చివరకయింది కైంకర్యమైన తొట్రుపాటు

ఐక్యమనేడు—సమయానికి ఐపు అయ్యేరు
ఐశ్వర్యం అందుబాటు—చూపంది ముందుపాటులోని నగుబాటు
ఐసులాంటిది—చివరి ఆవేశం
ఐపుఅయింది దొరకదు—సైగయింది పట్టుబడదు
ఐరావతంలాంటి పోలికలు—మైరావణుడుసాటి ఏలికలు
ఐసులాంటివి ధగధగలు—సైగనంటివి సెగసెగలు
ఐదుగురి పిల్లలతల్లికి—ఇద్దరుపిల్లలతల్లి చెప్పిందట

## ఒ

ఒకసారి మద్యస్థం—పదేసారి బాదస్తం
ఒక వంటకి పదిమంది పెత్తనం—అదే ఆఖరికి సర్వనాశనం
ఒడిలో పెట్టుదునా—ఒడిలో పెట్టుదునా
ఒకకంచంలో తిని—ఒకమంచంపై పడుకునేవారట
ఒకటి అచ్చం ఇచ్చినా—వెచ్చించి ఒకసారైనా కొనకతప్పదు
ఒకడిసాగుకే భూమంతాసాకు—అదే అందరూసాకితే ఎంతషోకు
ఒకటే పనిగా మాటకే శాసించేవు—అదంతవరకే పాటించి సాగించేవు
ఒకరోజు పెళ్లికి—మొహమంతా కాటుక
ఒట్టు అన్నాట్ట—అడిని జుట్టుపీదేపట
ఒకే పెత్తనం సాగదు—అదేవందనం పొసదు
ఒడుపుచూసి పట్టు—పట్టుచూసి నెట్టు
ఒక ఊరు రాజా—వేరొకచోట సాదా
ఒకడిప్రాకు—పదిమంది సాకు
ఒకటనకు—నాలుగుపదకు
ఒక్కొక్కసారి కలహాలుకూడ—రాణింపునందవు (స)
ఒక్కొక్కటి కొసరింది—ఎంతైనా తరిగింది
ఒళ్లు వంగనిదే, హొంపులు సొంపులు—ఒగిరించి తలహొంపులు
ఒళ్ల విరుపులు, అరుపులు—ఒళ్లతిరుగులు పరుగులు

ఒకజాతరకు ఆయాసంపడైనా వెళతారు—ఝాము జాగరానికి ప్రయాసంపడినా
వుండలేరు
ఒక ఊరికి రాజే—వేరొక ఊరికి సాటి మనిషే
ఒకనాటి భోగాలకు—బోలెడన్ని కోరికలు
ఒకడినిచూస్తె పెట్టబుద్ధి—మరొకనిచూస్తె తిట్టబుద్ధి
ఒంటిపిల్లి—రాకాసి చూపు
ఒక్కదెబ్బకు రెండుపిట్టలు
ఒక్క వొరలోన రెండుకత్తులు
ఒక వ్రేలు నీవు చూపేవు—మూడు వ్రేళ్లు నిన్నే చూసాయి
ఒకసారి కరచింది—మళ్లీ కరిపించుకుంటామా
ఒకే ఈడుజోడులున్నా—అందరి సరిజోడులు కావన్నా
ఒకచేతితో కానిది—రెండవచేతితో అయింది
ఒంటిగుండుటకన్న—జంట మేలన్నా
ఒడ్డునున్నవాడిని త్రోసేరు—మరీ మునుగువరకు చూసేరు
ఒక దానికా ఇద్దరుపొంత—ఎంతవరకా సదరుచింత ఇదంతాచివరకు సంత

ఓ

ఓర్పి నమ్మకు—తేటగంజి
ఓన మాలురావుగాని—గుణింతాలు వ్రాస్తాట్ట
ఓపికలేనివాడే—ఒదిగిపోయేడు
ఓర్వలేనిది—ఓర్చుకోగలనంది
ఓడలు బండ్లయినవి—బండ్లు ఓడలయినవి
ఓపిక లేని రోషం—చేతకాని వేషం
ఓపిక నిస్సారం—నోచక విస్సారం
ఓట్లకు నోట్లుతక్కువే—లోటులకు పోటీలు ఎక్కువే
ఓరచూపులకు వదిసేదితల్లులా—కన్నెపిల్లలా?

ఔ

ఔను కాదు అనేవి తేలిక—వాటిని ఆచరణలో పెట్టలేమిక
ఔనన్నా కాదన్నా కోడలికంటే—అత్తదే పైచెయ్యి

ఔషధం అంతట–అవని ముందట
ఔను కాదు అనేది అందరు––అవి జరిపేవి కొందరు
ఔషధంబహుచిన్నది– గుణంకడుమిన్నది
ఔషధంకన్న–పత్యంమిన్న

# క

కష్టపడి చేసేవు–తొందరపడేవు–ఇంతచేసి మాటపడేవు
కులంఒక్కటైతే–రెక్కలకష్టం చేయడం కష్టమా
కొంగజపం–మోసానికే–గుంజుకఫందేహానికే
కాకిముక్కుకా–దొండపండు
కాన్పుటంటే–ఇక కొడుకుకన్నట్లే
కొండను త్రవ్వి–ఎలుకనుపట్టింది
కొండనాలుకకి మందు–ఉన్నదే ఊడిందిముందు
కైలాసం కొరకు కొందరి సాహసం–గృహనివాసంవరకు అందరు
ఉపవాసం
కథలు కొసలంత–వ్యథలు మొనలత
కర్రవిరగదు–బుర్రతరగదు
క్రియ ముందుపెట్టుకోనేల–అందుబొమ్మ బొరుసా అని నెట్టుకోనేల
కిలకిల పెలికలు పానవు–విలపెల కలతలు ఆసవు
కిరాయెపేడట విడిగాలడుగు (నీడ లైటు దొడ్డి వెల్ల గుమ్మం) దేనికిలేదు
పోరుక్కి
కలిపింది అగ్నం–వదిలింది కట్నం
కోతికొకల్లు–దానికా దెయ్యం మల్లు
కనిపించేవి ఒకేవాదలు–కలిపేవి నాలుగుకూడలు
కనుగొల్పులు కపటానికి–మరుగొల్పులు మరవటానికి
కొరతకుంచం–కురచపంచం
కష్టించింది పదిలం–ఎక్కించింది అందలం
కాంక్ష వెనకరా–చూడక ముసకరా

కలిసొస్తే నడచేకొడుకు పుడతాడట

కిరాయివున్నది బడాయించకు–వున్నవారిని ఉడాయింపకు

కొంతకుదరదు–అంత అదరదు

కొందరిది ఘటన–ఇంకొందరిది నటన–ముందరికిది తపన

కొందరు సీటుకునిండు–ఇంకొందరు పనికి గుండు

కారితే దారికి–జరిపితే అదేవారకు

కిరాయికిస్తే ఆశలుతెచ్చు ఆర్డ్లువచ్చు–దిగేవాడికి హక్కులు వచ్చు
చిక్కులువచ్చు

కలం కదిలింది–బ్రతుకు మెదిలింది

కాంతికి కళకళ–వాంతికి పెళపెళ

క్రమశిక్షణ నేర్పు–సమర్థత తీర్పు

కదలలేక మొద్దు–మెదలలేని గుద్దు

కష్ట కేవలం సొత్తు–ఫలం కీలకం ఒత్తు

కట్నాలు ఆశించి బిడ్డలు పుట్టరు–బిడ్డలు మోహించి కట్నాలు ముట్టరు

కొందరి సమర్థత కనిపించదు–అందరి మద్దతు అగుపించదు

కానిమాటలు–రానిమూటలు

కూసింది చెవులకోత–మోసింది కడుపుకోత

కారం ఎక్కింది–సారం చెక్కింది

కలానికి తిరుగులేదు–నోటికి విలువలేదు

కడుగుకో మలినం–చెడుపుకోకు జీవనం

కొందరిది వర్ణించుట నచ్చదు–ఇంకొందరికి పొర్లుట కిట్టదు

కావలసినవాళ్ల దూరమయ్యేరు–బాధ విలువ శాపం తోడయ్యేరు

కూటిలోరాయి తీయలేనివాడు–ఏట్లోరాయి తీయగలడట

కిందనున్నవాడి కేమితెలుసు–మీదనున్నవాడు మసలుతున్నట్లు

కర్తది చాకరి–కర్మది వైకరీ పోకరీ

కచేరీలు కనుమేర–పవారీలు పొలిమేర

కోరితే ప్రసాదమడిగేరు–కోరకుంటే తీర్థమిచ్చి పంపేరు

కయ్యంకు అనుమతిరాదు–వియ్యంకు బహుమతి పోతుంది

కదిపితే జోరీగలా పైబడతాడు–కసిరితే ఈరీగలా పోతాడు
కాలుమీదకాలు వేసుకొని కూర్చునేవు–కాని సోమరిగ కాలక్షేపం చేయలేవు
కొందరు మూలకారకులు–ఇంకొందరు సమూల నిర్వాహకులు
కోతివాలకం–పోరని కీలకం
కష్టముందు వచ్చినంత అయితేచెప్పు చాలినంత–అదెప్పుడు నమ్మ
దగినంత
కష్టసుఖాలు–కావడికుండలు
కష్టించేనే–కాటుక
కొంతకొందరగడురిక్రేపు–ఇంకొంతముందరగపడేరు
కాలుకల్లటివారు–అతితెల్లటివారు ఎంతటికీ నమ్మకకురారు
కొందరికిమంచితిండియిష్టం–ఇంకొందరికి చిరుతిండిమహాయిష్టం
కలంఎప్పటికి–ఖడ్గంఒకప్పటికి
కాలం ప్రతిపనికికోరు–అడిపోగొట్టుకున్న విచారించునోరు
కదలదు మెదలదట–పగ్గంకూడాకాదట
కుడిభుజంపుండు–పడగబంధంపైపుండు
కోపంవచ్చి పేడరోవిసిరితే ఎవరికి హాయి నీకేనోయి
కాని కాకముందే కూనిరాగాలు–చివరికి హాహాకారాలు
కూర్చున్నకొమ్మనరుకుకోకు–అదే పీకమీదకు వచ్చిందనుకోకు
కక్కుర్తి పడినా–కడుపునిండాలి
కొందే కోడిచ్చి కొను–అదీ కోపడితే కొను
కొన్ని ఎదుటవారిని చూడు–అదీచూసి నేర్చుకొనిచూడు
కాటికిపోయినా–కాణితప్పలేదట
కొలువులేదని ఇస్తే–తన హోదాకు తగదని ఏడ్చే
కడుపులో అనుకొని–పాలు త్రాగే ననుకోకు
క్రోదలికి నీతులు చెప్పి–అత్తరంకుకు పోయిందట
కాజీకిఆశించి పోబోకు–భర్త రూపాయైందని ఏడ్చిరావకు
కంచెచేనుమేసేరోజులు–మంచి మనిషికే సహకరించనిగోడులు
కోరికలు కోటలు ఎక్కినవి–కాళ్ళు గడపలు దాటనివి

కోరినవి కోటివిద్యలు—సమకూరనివి కూటివలసలు
కదిపిందికందిరీగ—తరిమింది పొలిమేరగ
కాన్పుతక్కువ—గాభరా ఎక్కువట
కాకాపట్టులు గడ్డువి—ఉపాధిమెట్టులు దొడ్డవి
కాలికేస్తే మెడకి—మెడకేస్తే కాలికి కాకుంటె మొదటికి
కడుపులోలేందే—కౌగలించుకుంటే వుంటుందా
కుక్కపరువు—గాడిదతీర్చిందట అందుకేవచ్చింది
కేసరికి ఆకలి—గడ్డితినదట
కొసవెర్రి—తెగనివెర్రి
కలిసిరానిది—చేతవున్నా లేకున్నా—పనికిమాలినది
కాశీకివెళ్లి ఏమితెచ్చావుకాదు—తెచ్చేదిలేకున్నా తిరిగొచ్చేవు అదేచాలు
కీలెరిగివాత—పాటవినెరిగ్గిమోత
కాలుకుంది తలకి రాసుకుంటారా
కడుపుచించుకుంటే—కాళ్లమీదపడుతుంది
కలలోజరిగిన—ఇలలోజరుగునా?
కళ్లతోచూడండి—కుళ్లుచూడకండి
కాంక్షఅనేదివుంటే—బ్రతుకుమీద అపేక్ష—లేకుంటే ఉపేక్ష
కొంటే అంతాకొనేరు—కొనకుంటె సంతనేది లేదనేరు
కందకులేనిదురద—కత్తిపీటకెందుకు
కర్ర వంకర—పొయ్యి తీర్చింది
కలిపికొట్టరా—కావేటిరంగా
కధకంచికి అంతకి—మనమింటికి పంటికి
కులముకన్న—గుణముగొప్పదన్న
కీడెంచు—మేలుఊహించు
కొనాలనుకునేది అంతా—కొనగలిగేది కొంతే
కాలం, తరం, కర్మం—అవే తెచ్చునవి, మార్పులు, మర్మం
కారణములేని—కార్యమున్నదా? (లేదు)
కధకు కాళ్ళులేవు—ముంతకు చెవులు లేవు

కాకి కోయిలవదు-కోయిల కాకిఅవదు
కాలుకాలిన పిల్లిలాతిరుగుతారు-నక్కి-నక్కి పిల్లిలాజరుగుతారు
కుక్కతోక-ఎప్పుడూవంకరే
క్రిందపడ్డామీదపడ్డా-రెండూ వొకటే బిడ్డా
కాటికి కాళ్లు-కాచిందివాకళ్లు
కోడీ కుంపటి తనవట-తనవిలేనిదే ఇతరులకు గడవదట
కట్నాలు ఇచ్చుకోకు-చివరికి పట్నాలే చేతికి తెచ్చుకోకు (కునేరు)
కోతిమేళం మూర్ఖులు తాళం
కంటికి ఇంపు-కడుపు కింపు
కోటికి-పడగలెత్తేడు
కోతిమూక రాకలు-కాకిగోల సాకులు
కులంచెడ్డా సుఖం దక్కాలి
కత్తేస్తే బద్ధట-బద్దిస్తే పద్దట
కట్నాలు ఇవ్వవు-పుట్నాలు కోరుకోవు
కలగూరగంప-కడుపు నిండనింపు
కుండా బిందే పోటీ-రెండింటిలో ఏదిమేటి
కుండ బ్రద్దలు కొట్టినట్లు-బద్ధకంవదలించినట్లు
కులగోత్రాలు వేరైనవా-మలమూత్రాలు ఒకటవనవా
కడుపుకినిండు-పొట్టకిమెండు
కట్టిందంతాకళ్లం-పట్టిందంతా పళ్లెం
కష్టపడు-సుఖపడు
కొంపెలంతా కొనాలనేదిపిల్లలు-తేకుండేసంతచేసితినేరు జెల్లలు
కిరాయిక్కిటుకు-పరాయికిలొటుకు
కొందరు కబుర్లు భూమి పొక్క బడేటట్లుచెప్పేరు-ఇంకొందరు పొక్క
బడనంతవరకు చెప్పరు
కాళిదాసు కవిత్వంకొంత-మాపాడి పైత్యం మరంత
కష్టాన్నిభరించగలవేమోగాని-నష్టాన్నిభరించలేవు
కసరితే చెల్లు-విసరితేవెళ్లు

కోట ఉన్నదంటే—కోటలో ఉన్నదన్నట్లే
కప్పకు ప్రపంచమంతటిది కూపం—మనకు కూపం కోపం లోపం
కొందరి గడుసుతనం వెన్నతో పెట్టినది—ఇంకొందరి దుడుకుతనం పుట్టు
కూడువద్దన్నా మానేదిలేదు—కీడు కావాలన్నా కోరేది లేదు (కతో వచ్చినది
కక్కవస్తే దాగదు—అలిసిస్తే సాగదు
కక్కింది రాదు—హక్కుండిపోదు
క్రిందపెడితె ఎండలేదు—పైనపెడితె వానలేదు—బైటపెడితె వుండలేదు
కుట్లుమొయ్యకూడుతిని—అట్లకు అవపోచనమనేట
కంటికి చూపు బలిమి—పెదవికిమాట మేలిమి
కాలుకున్న పేడ—తలకి రాసుకున్నచీడ
కుడుతిలో పడ్డ ఎలుక—ఎరగకపడిన పలుక
కంటిలో పడ్డ నలకకు—కంగారు పడి కెలకకు
కోరికలు ఆగవు—ఆశలు తీరవు
కోర్కెలు ఉండనివ్వండి—ప్రపౌమపులు చూపండి—అప్పుడే పొందగలరండి
కంచాలు లేవట—మంచాలు ఉన్నాయట
కష్టాలు నష్టాలు ఇష్టమవనివి కాని—ఇష్టాలు దోసాలు తప్పనివి
కష్టపడ్డవాడు—ఎదుటివాని ఆకలిని గ్రహిస్తాడు
కనేవి కాన్పులు—తీసేది తేన్పులు
కుడితి గోలెంముందుంటె పిలవకుండానేవస్తుంటుంది
కష్టసంపాదనం—ఇష్టభోజనం
కాచిందిచెట్టు—పేచింది కొట్టు
కాపాదమాటలున్నా—కూటికాన వుందవన్నా
కానిది కాదు—రానిది రాదు
కాపుదల ఉంటె—దావలు రావు
కాలం పోవును—మాట నిలుచును
కష్టార్జితం కాచునది—అయాచితం తోచనిది
కుప్పేవాని కుడిచేతివైపు—ఏడ్చేవాని ఎడమ చేతివైపుకూర్చో రాదు
కథ అడ్డం—తిరిగిందట

## ఖ

ఖర్మ కొద్ది పెళ్లాలు—పుణ్యంకొద్దిమొగుళ్ల
ఖిలుం వదలాలి—ఫలం దక్కాలి (చి)
ఖర్చుకు ఖాతరు లేదు—మచ్చుకు పాతరలేదు
ఖర్చుకు లెక్కసరి—అప్పుకు లెక్కదుర
ఖరం మోసేది బరువు—చాకలి వేసేది దరువు
ఖర్చుకు ఓటమికి కోర్టుదగ్గరే ఏడుపు—గెలుపుకు తిరుగుడుకు ఇంటికి వచ్చి మరీ ఏడుపు
ఖరారు లేని మాట—పరారు పోనివాటా
ఖర్చుపెట్టిచెప్పంగ అసమర్థుడు—ఖర్చు పెట్టి వచ్చంగ సమర్థుడు
ఖర్చు తేలిక—జమ ఏలిక
ఖర్చు తప్పనిసరి—అదే మచ్చుకి మిగుల్చుపుర

## గ

గుర్తిలేదు—సరంజాము
గోడకుకొట్టినసున్నం తిరిగి రాదు—ముదుప వచ్చిన వైనం తరగరాదు
గొప్పగా తెలిసిన—గోతిలో పడకు సుమా
గుసగుసలువచ్చు గుద్దులాటలు చెప్పు
గాలికిపోయే వాడిని—గొంతుకపైవచ్చేటంత పనిని తెచ్చుకోకు
గొప్పగుంది వాచకం—తప్పనిపించే యాచకం
గైషయింది దొరకదు—సైగయింది పట్టుబడదు
గొద్దుచాకరీ—వెట్టిచాకరీ
గుట్టున్నరట్టు కావద్దు—రట్టున్నమొట్టిపోవద్దు (టు)
గ్రహించింది తక్కువ—విమర్శించింది ఎక్కువ
గ్రహింపు కనిపిస్తుంది—గ్రహించి పోనిపిస్తుంది
గాదిలో బియ్యం, గాదినిండా—నాకపాయల్లా పిల్లయుందా? (చ)
గొప్పవాడుచేసింది చెల్లు—దీనవాడు చూపింది పొల్లు

గౌరవం యిచ్చేది అగౌరవం పుచ్చుకొనేది–అవే హెః ౧ పెద్దల
గుణాలు తెలిపేవి

గతిలేకజోలి–మతిలేకమాలి

గర్జించేవాడు ఆర్జించలేడు–ఆర్జించేవాడు గర్జించబోడు (గర్వి)

గతి లేక కాలక్షేపం–మతిలేక నిర్లక్ష్యం

గ్రంథాలు ఎక్కువచున్న కొద్దీ–రంధ్రాలు పడిపోతున్నాయి పఠాలు
లేవకున్నా

గట్టింది గట్టెక్కింది–మెత్తది మెత్తెక్కింది

గాలం వేస్తున్నంత సుడి–వచ్చినంత మడి

గోడకు చెవులుంటాయి–వినుపులు వింటాయి చెవులు

గాభరా ఎప్పుడూ, ధూబరా దూబరా ఒకప్పుడు ఘెహరా

గడుసుకు నిదర్శనం గుర్తు–గుర్తుకు ప్రదర్శనం ఎత్తు

గ్రహచారాలు ఒకప్పటి దుస్థితి, అపచారాలు ఇప్పటి పరిస్థితి–ఉప చారాలు
ఎప్పటి కాస్థితి

గడిచింది వద్దు పద్దు–కుదిరింది ముస్తు సర్దు

గంటకి విన్నది జయం–పంటకి వున్నది భయం

గరీబు కదలికనే ఫకీరు–అమీరు కదలక నేవజీరు

గంపెడు పరివారం–పరాకరికి సపరివారం

గుడ్డివాడి దీపం–ఎదుటి వాడికే

గుడ్డికి తోడు చెవిటి–చెవిటికితోడు మూగ

గాలివాటబం బుదులు–నీటివాటంబుద్దులు

గబ్బిలం తంపు–తలక్రిందులవంపు

గడియ నిండుసున్న–ఇల్లు పదిలమన్న

గుడికి కదులు–ఇంటికి మెదులు

గుండాపు విప్పింది–నాయకురాలు నేనేనంది

గర్వంకొద్ది కోడి–గట్టెక్కుతున్న కొద్ది సుడి

గోరంత దీపం, కొండంత వెలుగు–అదే చివరికి పగులు పలుగు

గొర్రె ఎంతెదిగినా–తోకబెత్తెదే

గుంపులో గోవింద-మందలో మురిపింత
గొంతెమ్మ కోరికలు-పంతమ్మ మారికలు
గుణిగేది గోరంత-సణిగేది మరింత
గుణాలుందేవి-సద్గుణాలు తెచ్చు కొనేవి
గాలికి తిరిగేది-ధూళికి వాలగేది (త)
గోనెతట్టు చేతపట్టుకు-గోడకట్టు బాటవద్దుకు (ప)
గ్రహించింధి పెదదందు-తెలిపింది తీడుతెన్నందు
గళ్లో, పెళ్ళిదీవెనల పిలుపులు-పెళ్ళిపందిట్లో పద్దనల అరుపులు
గాలిలోదొరికింది-దుమ్ములోఅణిగింది
గేదెపోతే-కొయ్యపట్టి ఏద్చేదుట
గాలికి ఎగురసదంటూలేదు-దానికి ఎదురంటూ లేదు (పో)
గాలికి చిత్తంలేదు-దానికి పంతంలేదు
గాడిద తన్ను-మొదటిక్షేమన్ను
గుర తప్పినా-గీత దాటినా రెండూ ఒకటే
గొప్పపనికి వెట్టి జీతం-డాబుసరికి గట్టిజీతం
గట్టితనముందు శాతందందు-మెత్తదనముందు నాతం గుండు
గుర్తుంది బట్టకు విలువెంచేరు-గుర్తించక పట్టాకు తప్పెంచెచూపేరు
గుచ్చుకుంది శతముల్లు-అదే అల్లింది తీపినల్లు
గోడు చుట్టు-ఆపిమ్మట రోకలి పోటు
గతం సుదూరం మతంవిద్దూరం-తరం అంతంత దూరం
గురి గమ్మత్తు-దరి కుమ్మక్కు
గుళ్లుందు మ్రొక్కులుందు-వళ్లుందు వెంటతిరుగుతుండు
గులామ్‌గిరి పోదు-సలాం మరిరాదు
గులామ్‌గిరి వెర్రితనం-సలామ్‌మరీ కుఱతనం
గురివింద ఎర్రగున్నా-క్రిందనున్న నలు పెరుగదట
గుర్తుంది నష్టముచేరు-మరుపుంది లాభముచేకూరు (ఒక్కొక్కప్పుడు)
గొడ్డుచాకిరీ శాపం-వచ్చు దుడ్డులోపం
గుడ్డిలోకం ఉన్నది ఏకం

గుజ్జ నగూళ్లు జగానికి–సంజనగూళ్లజనానికి
గుచ్చింది పూతిక పువ్వులు–వచ్చింధి పాతిక పైసలు
గతిలేక గడప–మతిలేక సడక
గతికిందంతే–అతకదంతే
గొంగటి పరవకు–ముందటికి పిలవకు
గచ్చులున్న నిండుదనం–పెచ్చులున్న వెకిలితనం
గాలీ వానావస్తే–కధ ఇంకెక్కడి నుండి వస్తుంది
గొడ్రాలికి అన్నీ తెలుసను–ఒకటికిమాత్రం తెలీదను
గుళ్లో లింగానికి అంగట్లో బెల్లానికి–నైవేద్యం
గాలిమేడ–పేకమేడ
గుడ్డెద్దు చెరువుదరి–దిగింది మడుగుసరి
గురువును మించేడు–శిష్యుడనిపించేడు
గురువుకే నామం–పెట్టిందేంపంగనామం
గుడ్డి గుర్రపు తాపు-నడ్డి విరగ కర్ర కాపు
గాలికి పడనివస్తువుండదు–ఆరని వస్తువంటూ వుండదు
గ్రహించేవు విశదీకరించగలవు–విశదీకరించేవు–తెలియకవిమర్శించేవనేర
గుడ్డికంటే–మెల్లనయం
గంగిరెద్దు–తలఊపినట్లు
గుడ్డిరాజు–దర్బారుపాలు
గానుగెద్దు–తిరుగుడు
గొఱ్ఱెను కోసినా–కసాయినే నమ్ముతుంది
గోడమీద–పిల్లిరకం
గుఱము గుడ్డిదే–దాణాకు లోటు లేదులే
గొప్పకిపోవకు తల గొరిగించు కొనిరావకు
గారబం గంజికి ఏడ్పిం -పీపుదెబ్బలకు ఏడ్పింది
గుడిలో లింగాన్ని మింగేదొకడు–రెంటింటినీ మింగేది మరొకడు
గ్రహచారం చాలక యాచారం పోతే–యాచారంలో దెయ్యాలు వెంటపడ్డ
యట

గ్రహించరు ముందు–అనుగ్రహింతురు మున్ముందు
గోచీకి పెద్దది–గావంచాకు చిన్నది
గోటితో పోయేదిది–గొడ్డలి తెచ్చేటిదా? (కాదు)
గతిలేనమ్మకు–మతిలేని మొగుడట
గొరిగింది గొప్ప–వొరిగింది చిప్ప
గడబిడ దాసు–హడావిడిగ త్రోసు
గందరగోళం వున్నంత సర్దుబాటులు కావివి–భూగోళం వున్నంత ముందు పాటులు ఆగనివి
గుణానికి విలువకాని–ధనానికికాదు
గంటపరిచితుడు చేయూతనిచ్చేడు–గంటలతరబడి తెలిసినవాడు చేయి చ్చేడు
గ్రహించక ముందు–ఆగ్రహించకు అందు
గాలికబుర్లు–ఎందుకు కొరగాని తిరుపుళ్ళు
గడుపుకోవడానికి గడువంటూ లేదు–గడపదాటితే కాని కడుపుకురాదు

## ఘ

ఘడియ గడువుకు–గంట ఘర్షణ
ఘడియసేపు పనికి–ఘరానా మనిషి
ఘనరాతగాడు–గణితానికి పనికి రాదు
ఘరానా వాదులు–పనికిరానిపాదులు
ఘనా ఘన సుందరా –ముందుకెప్పుడు వచ్చుతామనుందిరా
ఘడియసేపు పనికైన–గడియవేసుక్కోవాలన్నా

## చ

చీటీలు కట్టేవు–జాగ్రత్తపడేవు
చిక్కింది దక్కదు–దక్కింది చిక్కింది
చుట్టంమీద ప్రీతి–బియ్యంమీద అప్రీతి
చిల్లర–సిగ్గు చేటు
చీమకుట్టినంత లేదు–అసలు బాధ్యతనేతేలేదు

చెప్పితే వినరు—చెప్పకుంటే కనరు
చెప్పితే సిగ్గు—చెప్పకుంటేఎక్కు
చెప్పుచేతల్లోవుందు లేకుంటె—చివరికి మొండిఅనబడేవు
చెడు సదపదని తెలుసును—అడిగితే పొదుచును
చెడును చెక్క చేయమను—చెక్కను ప్రజ్ఞగా చూపమను
చెట్టు పేరు చెప్పి—చెట్టుకాయలు తెచ్చుకొనేవాడు
చిత్తంశివునిపైన—భక్తిచెప్పులవద్ద
చనువిస్తే—చంక ఎక్కేడు
చేస్తేచూస్తే అదెంతపనంటాడు—చేస్తాదనుకునేసరికి వీలుపడదంటాడు
చేతులుకాలినతరువాత—ఆకులు పట్టుకుంది
చూసిందానికల్లా సుంకం—చూపందల్లాబింకం
చెప్పుతూవున్న—తప్పటడుగులు వేస్తూనే వుంటాడు
చెప్పుడు మాటలు చెప్పకు—చెప్పి చెంపలాటలు తెచ్చుకోకు
చేసేవాడికి చీవాటు—చెయ్యనివాడిది పొరపాటు
చవుక ముంగిట కొచ్చింది—ప్రియం అంగిట నక్కింది
చిన్న పెద్ద పేరు తారతమ్యం—అగుపించే మాటతీరు సౌమ్యం
చేత కానివాడని చూసేడు—చ్చూసి మరీ ఎగిరి పడేడు
చెప్పినా చెప్పకున్నా నయం—చేసిచూపిన చాక చక్యమే ఖాయం
చెప్పేది వినకముందే ఆ ఇక తెలుసు నని సందు ఇట్లయితే ఏదికాదు
చెప్పి చేయించుకొనేదేసగం—స్వయం చేసుకున్నంతదే లాభం
చస్తేకాగితం కదపరు—కదిపితె నెలమాశికందాకా మెదపరు (ల)
చెబితే వి: నివాడిని—చెవ:గచూడాలి
చెరపడానికి చేటపెయ్యాలి
చూసింది చన్నీరు—రాలింది కన్నీరు
చూసేరులోకువ—చూచేరు పేకువ
చుట్టూతిరగేదారికన్నా—అడ్డదారిమేలు
చిటికన వేలుచిన్నతనం—మధ్యనవేలు పెద్దతనం
చేతికి జిడ్డు—దొంగను పట్టటకా అడ్డు

చేయించేది ఒకడి నుండి-యిప్పించేది పరొకడినుండి
చెప్పితే చెయ్యడు-చెప్పకుంటే చేస్తాడు
చేద్దాం చూద్దాం అనేకంటే-చెప్పిచేద్దాం అంటే ఇక అనుకున్నదయినట్లె
చచ్చిందానికి వచ్చిందే కట్నం-అదేం ఇష్టం
చవుక అందుబాటు-కొందరికి జరుగు బాటు
చెడు అలవాట్లకు లోనయ్యేవు-వెనుకగా వున్నముందుగానేవెళ్లేవు
చాపక్రింది నీరు-చూపందిపోదు
చావు తప్పి-కన్ను లొట్టయింది
చెడి మిత్రులుచూడు-చెడి చెల్లిల్లు చూడకు
చేపకు ఈతనేర్పుటా-ఈతకు పోటు తప్పుటా!
చేత వాత-చెపల కోత
చేతకాని వాడికి శౌర్యం-చేతనైనవాడిది క్రౌర్యం
చీటికి మాటికి మెచ్చుకారా-మరీ మరీ గుచ్చి చెప్పుకారా!
చదువరితోను వంటకారితోను ఉండిష్టం-కానివారితో వేగుట కష్టం
చిరిగిపోయిన ఎంగిలాకు-ఎందుకు పనికిరాని ప్రాకు
చావు తెలివి-జీవి కారివి
చిల్లరమంది-అల్లరి కాదు
చెల్లనిది ఎంతదూరం-చూపకది అంత పరివారం
చావుకు-రెండుచావులుండవు
చూస్తే-ఓర్వనివాలు
చచ్చి-సాధిస్తాట్ట
చూసి నవ్వేవు-చూడక తినేవు
చేతనున్నది మొలత్రాడు-చేసుకున్నది ఉరిత్రాడు
చేసింది పొరపాట్లు-తిన్నది చీవాట్లు
చేత ఒట్టుందు మాట పట్టుందు-అదేచేతికి పట్టు పడివుందు
చిత్తం అవింది మాట-మొత్తం అవంది చేత
చెప్పేది వాడు లేదట-కనుక చెడిపోయేదట
చిక్కింది చిన్నతనం-చిక్కనిది పెద్దతనం

చదివింది వాణి–వెదకంది బోణీ

చిన్న పేరుంది–పెద్ద గుర్తుంది

చెప్పింది విన్నది సొంతం–ఇక లేదన్నది అంతం

ఒట్టాలువస్తె పీడోక్కాలు–తప్పవు–పెళ్లిళ్లయితే ఎదురోక్కాలు తప్పవు

చేసేవాళ్లుంటె–చెప్పేవాళ్లకరువుండరు.

చూపులకు పేదలు–దండాపులవరకు వాదలు

చెప్పేవి కోతలు–ఉండేవి వాతలు

చేతి దిండు–తలదించుకున్న మెండు

చవుక చమత్కారం–చనువు చదరంగం

చతురతకు నీరాజనాలు–చాకచక్యముకు ఆరాధనాలు

చురకిస్తె పలచన–పులకిస్తె చులకన

చిత్రగుప్తుడి వ్రాతట–అది చెరగని తలరాతట

చుట్టాలు వస్తే కసరత్తు–పక్కాలు చూస్తే మరమ్మత్తు

చుట్టాలు గారడులు–పక్కాలు ఆరడులు

చూసింది గ్రామం–తెలిపింది నామం

చెప్పినదిచేవు–ఒప్పకచెదేవు

చెల్లు తీరదు–పొల్లు పోవదు

చిక్కింది చెదత–చిలికింది నడత

చూపుకు పిల్లి–భయానికి పులి

చూసింది వల్లి–చూడమంది చెల్లి

చిత్తంత్రోవ–చాటసారి ప్రోవ

చెల్లని రూపాయకట–గీతలెక్కువట

చిప్పి తెచ్చుకో–పోస్తాగంజి

చిలికింది పైనవాన–కులికింది భూమిలోన

చూడవచ్చేది ఏదిరాదు–వేచితేవెళ్ళేదికాదు

చిన్న కష్టం–చెబితే నష్టం

చిన్నప్పుడు బిడ్డలుముద్దు–పెద్దప్పుడు చేతులు మొద్దు

చిన్నది అదృశ్యం–పెద్దది దృశ్యం

చూపింది ఒడ్డు—చూపిందితెడ్డు
చేసింది మర్మం—చూసింది కర్మం
చూపకు తిండి ఒకరైంది—కడుపు తీపి కాపకు అందరిదయింది
చేసుకున్నవి అలవాట్లు—అగుపించనివినగుబాట్లు
చెప్పుతుందేనేకస్సుమనేరు—చూడకుంటెబుస్సుమనేరు
చీకటి కొంప మొరటు పిల్ల—చుట్ట చాప ఇదెక్కడిరాత
చిల్లర పైసలు—స్థిరమైనపైసలు
చాయదుకాణంపెట్టుకునేవు—చాలామందిని ఆకట్టుకునేవు
చూపులకు అనుగ్రహస్తుడు—చేతలకు ఆగ్రహస్తుడు
చాచింది చెయ్యి తోచింది వెయ్యి
చెయ్యని వాడికే ఇకచాలు పాలు—చేసే వాడికే ఇంకామంగళాష్టకాలు
చూపింది చిటికిన వ్రేలు—తెలిసింది ఆనవాలు
చూడరాక కానిది అంధులు—చూసి ఓర్వలేనివి మదాంధులు
చూసింది శీర్షిక—పడిందివార్షిక
చిలికింది చీమతం—రగిలింది రవ్వంత
చూసి నక్కింది—చూడక దక్కింది
చెప్పింది సిద్ధాంతం—దిగింది రాద్ధాంతం
చూడక పులుపు—ఓర్వక సలుపు
చూసింది తడవు లొట్టలు—వంచండే పదవు సొట్టలు
చలాకి మడిగ పెట్టింది—గిరాకీ వడిగ పట్టించి
చూసె వలపు—చూడక మలుపు
చూపింది నాటకం—చేసింది బూటకం
చూస్తే తీర్పురా—చూడకపోతే మళ్ళీ వచ్చిచూస్తాట్ర
చూస్తే పాయసం—చుంబిస్తే అపసం
చూపిస్తే త్రాగదట—తాపిస్తే వపలవట
చూసింది సమాసం—ఇంకా చూపిస్తుంది పుష్పకవిమానం
చేసేది భగీరథ ప్రయత్నం—చూసేది విశ్వయత్నస్వరూపం
చేసింది గాడిద చాకిరీ వరస—నడిచి_ఏ పాదుషా తరహా సరస

చీలికలు కానివి— పేడుకలు పోనివి

చెప్పితే వినదు—వాడికి తోచదు

చెట్ల మీదే కుట్టే రకమట—అదీ విస్తరాకులు కుట్టే తీరుట

చూడనిభేదం చిక్కని ఖేదం

చూస్తేకరువు—చూడకపోతే ఏకరువు

చిత్తం పదముల ప్రాలు—కదములు దాటసారి పాలు

చింత చచ్చినా—పులుపు చావదు

చావు కబురు—చల్లగ చెప్పేరు

చెప్పేవి శ్రీరంగనీతులు—దూరేవి దొమ్మరి గుడిసెలు

చిలక్కి చెప్పినట్లుచెప్పేట్ట—చెప్పినా చెప్పనట్లే వున్నాట్ట

చెప్పింది నిషాని—అయింధి పరేషాని

చేసింది చూడకున్నా పెట్టింది ఇదొక తీరు—చూపింది పెట్టకుండా దాచిపెట్టి ఇవ్వంది దొకతీరు

చేతి కందినదే ముద్దు—చేతి కందనిదే వద్దు

చాడీలు వినకు—వినిచెడకు

చిట్ట చివరనున్న వాడు— చివరకునష్టపోయే వాడు

చేసుకున్న వాళ్లకు—చేసుకున్నంత

చేతకాకున్న—అదే వంకరట

చెరువుమీద కోపం—ముడ్డికి లోపం

చదివినదే వాచకం—చెరగనిదే జాతకం

చూపంది రక్తి—చూపకంది విరక్తి

చేసింది పాపం—చూసింది శాపం

చూసింది రెండు—చూడంది ఒకటి

చూసింది నీది చూడంది నాది

చేవతనం పెరగందే—పనితనం పెరగదు (సత్తువ)

చదువంత తేలికకాదు—జగమంత ఏలికరాదు

చూపుకు అల్లుడు—తిండికి కొడుకు

చేసింది చందా—తగిలింది వంద

చేసింది కోపం చూసింది రోషం
చేసేది యజ్ఞం–చూపేది ప్రజ్ఞం
చూపంది ప్రయోజనం–చూపకంది అప్రయోజకం
చేయని చేపలు–చవి చూడనిమాటలు
చూచక మురువ–చెప్పుకో ఏడవ
చేసింది పరీక్ష–చేయంది నిరీక్ష
చేయంది నాయకత్వం–చూపకంది అమాయకత్వం
చంకకు ఎక్కిన చంటి–చచ్చినా దిగదు
చాకలి కొత్తగవుండాలి–మంగలి పాతగవుండాలి
చింతలేంది–సంతలోనిద్రపోయింది
చచ్చింది గండం–చావంది దరిద్రం
చాపకు పెట్టితెగాని–లంకణాలకు తట్టుకోదు
చదువుకోరా అంటె వినడు–అడుక్కుతింటావురా అంటె అప్పుదెదారికివస్తాడు
చెప్పింది బోడ అయింది డోటు–వింటెనీక్కిదెసోకు

## జ

జాగ్రత్తపడగలవు–అందరికి అందుబాటులో నుండగలవు
జన్మానికో–శివరాత్రి
జాతికి జాతితెగులు–నీచుకి నాచుగులు
జరిగింది ఒక్కింతట–చెప్పింది నాలంతట
జాగ్రత్తుండు–భయానికిదూరముండు
జీవంలోనూ అంశ–అందును జీవకోటిహింస
జీవితాంతం తర్జన బర్జనలు తప్పవు ఏవోరకమైన భజనలు తప్పవు
జరుగుబాటుకట–దొరికిందె కావలసినదట
జరిగినవా జరుగుతున్నవా అనుకుంది కొంత–రెండూకలిపితే ఇంకెంత
జగమొండి బ్రతికిఉండిదండగ
జడకొత్తి మీరికట్ట–చుట్టిందిగుట్ట
జప్తులకు ఆస్తులుపడి–పస్తులకు అస్థులుముడి

జూదంజులాయితనం–వాదం మలాయిపరం
జీవచ్ఛవం అచ్ఛరం–ఉచ్ఛ్వముండి మత్సరం
జల్లింది చేరుపయింది–విసరింది జమయింది
జోలపాట చిన్నప్పుడు–శాలపాట పెద్దప్పుడు
జరగంది అరుదు–జరిగింది అదురు
జాతులు పేరైనా–ఖ్యాతి మనందరిదేనన్నా
జయాపజయాలు దైవసంకల్పం–భయాందోళనలు మనకల్పితం
జీవితంక్రితోడు స్నేహం–చావుకి లేదుసాక్ష్యం
జాస్తికి తాగింది మసలొద్దు–మచ్చుకిసాకింది మనకొద్దు
జ్యేష్టుడు జన్మతరహా–బ్రతుకుకు మధ్యతరహా
జల్లింది మచ్చుకు–చిమ్మింది ఎత్తుకు
జీవితభీమానిందు–అధికారమైన ధీమాఉందు
జీతం వివరించు–జాతం పయనించు
జరిగింది గుత్త వారగంది మెత్త
జరగడానికి జాగులేదు–జరుపుకోడానికి జాగుకాదు
జరగని చిన్నఅనుభవంమాత్రం–జరిగితే పెద్ద అనుభవపుసూత్రం
జల్లుపడు ఏమీనడవదు–చిల్లుపడు ఏదీగడవదు
జీతందినం ఎవరుపనిచేస్తారనేవు–శెలవుదినం జీతం ఇవ్వకుంటె అప్పుడుచేస్తామనేవు
జోగి జోగిరాసుకుంటె–బూడిదేరాలింది
జిహ్వాకొకటిపచింపు–పుఱెకొకటి స్ఫురింపు
జింకకు పరుగు కష్టమా–పరువుకు అరుపు ఇష్టమా?
జలగలావదలడు–సత్తులాకదలడు
జనవాక్కుముందు–తనవాక్కు అందు
జరుగుబాటున్న–తరుగుబాటులేదన్న

## ట

